ఈనాడు
కృష్ణా
మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు



అవసరం అధికం..
మరో ప్రయత్నం..

రాష్ట్రాభివృద్ధిలో కీలక భూమిక పోషించే అవకాశం ఉన్న మచిలీపట్నం ఓడరేవు, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇందుకు అవసరమైన భూముల సేకరణ కోసం గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో భూసేకరణ నోటిఫికేషన్‌ను తాజాగా మరో ఏడాది గడువును పెంచుతూ కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాలు జారీ చేశారు. రైతుల నుంచి భూములు స్వీకరించేందుకు భూసమీకరణ విధానంతో పాటు భూసేకరణ అంశాన్ని అమలుచేసే వెసులుబాటును కూడా ప్రభుత్వం దఖలుపర్చుకుంది.

- భూసేకరణ నోటిఫికేషన్‌కు ఏడాది పొడిగింపు
- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ లక్ష్మీకాంతం
- ఓడరేవు, పరిశ్రమల మిగులు లక్ష్యం 12 వేల ఎకరాలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే

జిల్లా ప్రజల చిరకాల కోరికగా ఉన్న మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం కొన్ని దశాబ్దాలుగా ఎన్నికల హామీగా మిగులుతున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. పోర్టుకు శంకుస్థాపన చేసినా కార్యాచరణ మాత్రం శూన్యమే అయ్యింది. గడచిన ఎన్నికల సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే పోర్టు పనులు ప్రారంభిస్తామంటూ హామీ ఇచ్చిన చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన ప్పటి నుంచి అందుకు తగ్గ విధంగానే చర్యలు చేపట్టారు. కేవలం ఓడరేవు ద్వారానే అభివృద్ధి సాధ్యం కాదని, రాష్ట్ర ప్రయోజనాలను కూడా దృష్టిలో ఉంచుకొని అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో కార్యాచరణ చేపట్టారు. పోర్టు, పరిశ్రమల కోసం భూముల అవసరాన్ని, నోటిఫికేషన్ జారీ చేయడంతో వ్యక్తమైన స్థానిక వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని రాజధాని తరహాలో భూసమీకరణకు కూడా అవకాశం కల్పించిన విషయం విదితమే. అయితే పోర్టు, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నా భూముల సమీకరణ విషయంలో ఆశించిన పురోగతి కనిపించ లేదు. పోర్టు పనుల కార్యాచరణ విషయంలో ముందడుగు పడటం లేదు.

ప్రైవేటు భూముల విషయంలోనే సమస్య

ఓడరేవు, అనుబంధ పరిశ్రమల కోసం మొత్తం 33,170 ఎకరాల భూమి అవసరం ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. ఇందులో

(మిగతా 2వ పేజీలో)



ఐదవ సౌత్‌జోన్ సెపక్‌తక్ర పోటీలు సోమవారం విజయవాడలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. వివిధ రాష్ట్రాల క్రీడాకారులు తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఓ క్రీడాకారుడి విన్యాసాన్ని చిత్రంలో చూడవచ్చు.

వివాదం..

డీఎంఆర్‌సీతో తెగదెంపులు

నెలకు రూ.6కోట్లు ఇవ్వాలి: డీఎంఆర్‌సీ


వాస్తవ ఖర్చులు చెల్లిస్తాం: ఏఎంఆర్‌సీ

ఈనాడు, విజయవాడ

దేశంలో పలు ప్రతిష్ఠాత్మక మెట్రో ప్రాజెక్టులు చేపట్టిన దిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) విజయవాడ మెట్రో ప్రాజెక్టుపై వెనక్కి తగ్గింది. తేలికపాటి మెట్రో ప్రాజెక్టుకు సమగ్ర నివేదిక (డీపీఆర్) రూపొందించే బాధ్యతలను డీఎంఆర్‌సీకి అప్పగించకపోవడం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం డీఎంఆర్‌సీ చెల్లించాల్సిన పారితోషికం వివాదంగా మారింది. ఒప్పందం ప్రకారం తమకు రావలసిన బకాయిలు చెల్లించాలని డీఎంఆర్‌సీ కోరగా.. విజయవాడ మెట్రో ప్రాజెక్టు పట్టాలెక్కనందున వాస్తవ ఖర్చులు మాత్రమే చెల్లిస్తామని ఏఎంఆర్‌సీ ఎండీ రామకృష్ణారెడ్డి లేఖ రాసినట్లు తెలిసింది. దీనిపై మరో వివాదం చెలరేగుతోంది. విజయవాడ నగరానికి తాజాగా లైట్ మెట్రో నిర్మాణానికి డీపీఆర్ తయారు చేసేందుకు కన్సల్టెన్సీ నియామకానికి సోమవారంనాడు ఆసక్తిఉన్న సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఏఎంఆర్‌సీ ఆహ్వానించింది. నెలరోజులపాటు గడువు ఇచ్చింది. దీంతో డీఎంఆర్‌సీకి గుడ్‌బై చెప్పినట్లయింది. విజయవాడ నగరంలో మెట్రో ప్రాజెక్టు నిర్మాణం చేయాలని

(మిగతా 2వ పేజీలో)





‘తణుకుకు చెందిన శివన్నారాయణకు ప్రమాదం జరగడంతో కడుపులో గాయమైంది. ఏలూరు ఆసుపత్రికి తీసుకెళ్లడంతో పరిస్థితి విషమంగా ఉందని విజయవాడ ఆసుపత్రికి పంపించారు. శస్త్రచికిత్స చేయాలని ఇక్కడి వైద్యులు చెప్పారు. ఐదు యూనిట్ల రక్తం ఏర్పాటు చేసుకోమని సూచించారు. శివన్నారాయణ బ్లెడ్ గ్రూప్ ఓ నెగెటివ్. విజయవాడలో వీరికి తెలిసిన వాళ్లెవరూ లేరు. బంధువులు అన్ని మార్గాల ద్వారా ప్రయత్నించారు. ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రం ఉన్నా.. అక్కడ రక్తం అందుబాటులో లేదు. దీంతో ప్రైవేటు రక్తనిధి కేంద్రాల్లో ప్రయత్నించగా.. యూనిట్‌కు రూ.850 చెల్లించడంతో పాటు ఎవరైనా దాతను తీసుకొస్తేనే ఇస్తామన్నారు. డబ్బులు చెల్లించడమే కష్టమంటే.. దాతలను సైతం ఎక్కడి నుంచి తేవాలో తెలియక.. శివన్నారాయణ బంధువులు విలవిలలాడారు.’

కలవరం..

- **పేద రోగులకు భారంగా మారుతున్న సేకరణ**
- **ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆలస్యమవుతున్న శస్త్రచికిత్సలు**
- **ప్రైవేటు కేంద్రాల నుంచి తేవడం తలకుమించిన భారం**

ఈనాడు, విజయవాడ

విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం కొరత వల్ల ప్రస్తుతం శస్త్రచికిత్సలు ఆగిపోయే పరిస్థితి తలెత్తుతోంది. ప్రధానంగా నెగెటివ్ బ్లడ్ గ్రూపులకు సంబంధించిన రక్తం అవసరమైతే రోగులు, బంధువుల బాధలు వర్ణనాతీతం. దీంతో ప్రైవేటు రక్తనిధి కేంద్రాలే దిక్కుగా మారుతున్నాయి. పాత, కొత్తాసుపత్రుల్లో నిత్యం 25కు పైగా శస్త్రచికిత్సలు జరుగుతుంటాయి. చుట్టుపక్కల నాలుగు జిల్లాల నుంచి పేద రోగులు ఇక్కడికి వస్తుంటారు. నెలవారీ కనీసం 800 వరకూ శస్త్రచికిత్సలు ఉంటాయి. ఒక్కో శస్త్రచికిత్సకు మూడు నుంచి ఆరు యూనిట్ల రక్తం అవసరమవుతుంది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండడం, రక్తస్రావం అధికంగా అయ్యే సందర్భాలలో 10 నుంచి 12 యూనిట్లు సైతం ఎక్కిస్తుంటారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేదే.. పేదరోగులు. వీరికి రక్తం ఏర్పాటు చేసుకోవడం తలకుమించిన భారంగా మారుతోంది. ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో అందుబాటులో ఉంటే ఉచితంగా ఇస్తారు. అదే.. ప్రైవేటుగా అయితే.. కొనుక్కోవాల్సిందే. అదికూడా ఎవరైనా సిఫార్సులు చేయడంతో పాటు దాతలనూ తీసుకెళ్లాలి. ఒక యూనిట్ రక్తం కావాలంటే.. బదులుగా ఏదో ఒక గ్రూపు యూనిట్ రక్తనిధి కేంద్రానికి ఇవ్వాల్సి ఉంటుంది. ప్రైవేటు రక్తనిధి కేంద్రాల నుంచి రక్తం తీసుకోవాలంటే సవాలక్ష ఆంక్షలు పెడతారు. ఓ ఫాంను పూర్తిచేయించి అందులో వివరాలన్నీ నమోదు చేసి.. ధర చెల్లించాలి. నిత్యం పాతాసుపత్రిలో జరిగే గర్భిణి శస్త్రచికిత్సలకు రక్తం అధికంగా అవసరం. రెండు రోజుల కిందట ఓ మహిళలకు బినెగెటివ్ రక్తం

(మిగతా 2వ పేజీలో)

వివాదం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపాదించి డీపీఆర్ తయారు చేసిన మొదటి సంస్థ డీఎం ఆర్సీ కావడం గమనార్హం. ఆ సంస్థ ఎండీ శ్రీధరన్ చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తి మేరకు విజయ వాడ నగరానికి మెట్రో ప్రాజెక్టు ఇచ్చేందుకు కేంద్ర అనుమతి ఇచ్చింది. అయితే టెండర్లను పిలవడంలో తీవ్ర జాప్యం తదితర సాంకేతిక కారణాల వల్ల విజవయాడ మెట్రోకు అసలుకే ఎసరు వచ్చింది. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టుల నిర్మాణంలో కేంద్రం నూతన విధానం తీసుకువచ్చింది. ఇకముందు ప్రభుత్వ ప్రమేయం లేకుండా ప్రైవేటు భాగస్వామ్యంతోనే పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేయాల్సి ఉంది. దీంతో కేంద్రం నుంచి నిధులు అందే అవకాశం లేకుండా పోయింది.

ఇదీ పరిణామక్రమం

❖ విజయవాడ మెట్రోపాలిటిన్ సిటీగా ఆవిర్భావానికి శివారు పంచాయతీల్లో తీర్మానాలు పెట్టి ఆమోదింప చేశారు. మెట్రోను స్వాగతిస్తూ పంచాయతీలు తీర్మానించాయి.

❖ విజయవాడ మెట్రోకు మొదట జపాన్ దేశానికి చెందిన ఆర్థిక సంస్థ జైకా రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. కేవలం 0.3శాతం వడ్డీకే రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. దీనికి 10 సంవత్సరాలు మారిటోరియం విధించింది. తర్వాత రుణం చెల్లించేందుకు గడువు 40 సంవత్సరాలు ఇచ్చింది. జైకా ద్వారా రుణం సులభంగా రావడమే కాకుండా ఫీజిబిలిటీ ఎక్కువగా ఉందని నాడు అభిప్రాయపడ్డారు.

❖ జైకా తమను కూడా కన్సెల్టెన్సీగా నియమించాలని కోరింది. తమకు ఇప్పటికే డీఎంఆర్సీ కన్సెల్టెన్సీగా ఉందని తెలియ జేస్తే రెండో కన్సెల్టెన్సీగా నియమించాలని సూచించింది. దీంతో డీఎం ఆర్సీ కోసం జైకా రుణాన్ని వదులుకున్నారు. గత ఏడాది ఆగస్టున జైకాతో తెగతెంపులు చేసుకున్నారు. ❖ తర్వాత ఏఎం ఆర్సీ రుణ సంస్థల కోసం అన్వేషించి ఫ్రాన్సు, జర్మనీ దేశాలకు చెందిన సంస్థలు ఏఎఫ్‌డబ్ల్యూ, కెఎఫ్‌డబ్ల్యూ లతో ఒప్పందం చేసుకున్నారు. అయితే టెండర్లను పిలిచిన డీఎం ఆర్సీ వాటిని మరోసారి రద్దు చేసింది.

❖ వాస్తవానికి రెండు కారిడార్ల నిర్మాణానికి డీఎంఆర్సీ రూ.1800 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను పిలిచింది. తిరిగి వీటిని రూ.1650 కోట్లకు తగ్గించింది. దీంతో టెండర్లను దాఖలు చేసిన సంస్థలు ఎక్కువ ధరలు వేశాయని రద్దు చేసింది. దీంతో ప్రాజెక్టు మరోసారి జాప్యానికి కారణమైంది.

❖ ఈ నేపథ్యంలోనే మెట్రో ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంపై ప్రభుత్వం ఆలోచన చేసింది. టెండర్లను రద్దు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత అసంతృప్తి వ్యక్తం చేసింది. సంస్థలతో కనీసం చర్చలు జరుపకుండా రద్దు చేయడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత మెట్రో ఎండీ శ్రీధరన్ సీఎంతో సమావేశం కావాలని ప్రయత్నాలు చేశారు. కానీ వీలు పడలేదు. ఈలోగా తన రాజీనామా చేస్తున్నట్లు లేఖ పంపారు. ❖ ప్రస్తుతం లైట్ మెట్రో డీపీఆర్‌కు డీఎంఆర్సీని పరిగణలోకి తీసుకోకుండానే ఈఓఐ టెండర్లను ఏఎంఆర్సీ జారీ చేసింది. అంటే ఇక డీఎం ఆర్సీ తో తెగతెంపులు చేసినట్లేనని భావిస్తున్నారు.

పారితోషికం ఎలా..?

విజయవాడ మెట్రో ప్రాజెక్టు సమగ్ర నివేదికను డీఎం ఆర్సీ తయారు చేసిన విషయం తెలిసిందే. ఈప్రాజెక్టుకు ప్రధాన సలహాదారుగా డీఎంఆర్సీని నియమించారు. నెలకు రూ.6కోట్లు పారితోషికం చెల్లించాలనేది ఒప్పందం. ప్రాజెక్టు పూర్తయ్యేంత వరకు ఈ సొమ్ములు చెల్లించాల్సి ఉంది. నిర్మాణం అనంతరం నిర్వహణ సమయంలో కొంత తగ్గించి చెల్లించాలనేది ఒప్పందం. అయితే డీఎంఆర్సీ ప్రాజెక్టు నివేదికను అందించడంతో పాటు విజయవాడలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి దాదాపు 60 మంది సిబ్బందిని నియమించారు. డీపీఆర్ అనంతరం లైన్ ఎలైన్‌మెంట్ సర్వే చేశారు. రెండు సార్లు టెండర్లను పిలిచి రద్దు చేశారు. అంతకు మించి పనులు ముందుకు సాగలేదు. దీంతో ప్రస్తుతం పారితోషికం వివాదంగా మారింది. 2015 నుంచి డీఎంఆర్సీ సలహాదారుగా ఉంది. దాదాపు ఏడాదికి రూ.72 కోట్లు చెల్లించాల్సి ఉంది. నిధుల సమస్యతో అంత చెల్లించలేదని తెలిసింది. ప్రస్తుతం బకాయిలు చెల్లించాల్సి ఉంది. రెండు సంవత్సరాలకు సంబంధించి ఈ పారితోషికం అందించాల్సి ఉంది. వాస్తవానికి మీడియం మెట్రో ప్రాజెక్టు నివేదిక ప్రస్తుతం ఉపయోగం లేకుండా పోయింది. లైట్ మెట్రో ప్రాజెక్టు బాధ్యతలు డీఎంఆర్సీకి అప్పగించలేదు. ఒక వేళ ఈఓఐలో పాల్గొంటే పరిశీలన చేస్తామని అధికారులు అంటున్నారు. అయితే లైట్ మెట్రో సరిపోదని, పీపీపీలో మనుగడ సాధ్యం కాదని, ప్రభుత్వ పరంగానే ప్రాజెక్టు చేపట్టాలని డీఎంఆర్సీ ఎండీ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో ఏఎంఆర్సీతో మళ్లీ కలిసి పని చేసే పరిస్థితి కనపడటం లేదు. వాస్తవ వ్యయం మాత్రం ఇస్తామని ఏఎంఆర్సీ ఎండీ రామకృష్ణారెడ్డి రాసిన లేఖకు స్పందన లేదు.

లైట్ మెట్రోలో అదనంగా..!

విజయవాడ లైట్ మెట్రో ప్రాజెక్టు నివేదికలో అదనంగా మరో మూడు లైన్లను చేర్చనున్నారు. ప్రస్తుతం పీఎన్‌బీ నుంచి పెనమలూరుకు బందరు కారిడార్, పీఎన్‌బీ నుంచి నిడమనూరుకు నిర్మాణం చేయాల్సిన కారిడార్ గన్నవరం వరకు పొడిగించాలని నిర్ణయించారు. వీటితో పాటు పీఎన్‌బీ నుంచి జక్కంపూడి వరకు కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు అంచనా వ్యయం అందించాలని ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్టు ఫర్ ప్రపోజల్)లో కోరారు. ఇది దాదాపు 8కిలో మీటర్లు వరకు ఉంటుంది. మరో కారిడార్ ప్రకాశం బ్యారేజీ ఆవల వైపున కృష్ణా కాలువ కూడలి వరకు నిర్మాణం చేయాలని ఆర్ఎఫ్‌పీలో సూచించారు. ఈవిషయంపై అమరావతి మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డిని 'ఈనాడు' వివరణ కోరగా డీఎంఆర్సీని వెళ్లాలని తాము చెప్పలేదని వివరణ ఇచ్చారు.

చూడాలని ఉంది...



ఈ ఫొటోలో ముందు వరుసలో ఉన్న వ్యక్తి తుంగలపోతురాజు. ఊరు అవనిగడ్డ మండలం రామచంద్రాపురం వ్యవసాయకూలీగా పనిచేసే ఇతను పుట్టుకతోనే అంధురాలైన రజనీని వివాహమాడారు. తన కళ్లతో భార్యకి రంగుల లోకం చూపించాడు. అయితే తనకు పుట్టిన ఇద్దరు సంతానం కూడా అంధత్వంతో పుట్టారు.అప్పటి నుంచి అతనికీ కష్టాలు మొదలయ్యాయి. బార్యతో పాటు కూతురు పార్వతి,కుమారుడు గిరిబాబును కూడా తనే చూడాల్సిన పరిస్థితి. తన పిల్లలకు కంటిపరీక్ష చేసేందుకు ఆర్థిక సహాయం చేయాలని కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇచ్చేందుకు అంధులైన బార్యాపిల్లలతో వస్తున్న దృశ్యం ఇది.. – చిత్రం, ఈనాడు–మచిలీపట్నం

అవసరం అధికం.. మరో ప్రయత్నం..

(మొదటిపేజీ తరువాయి) ప్రభుత్వ, అసైన్డ్‌భూములు పోను 15,000 ఎకరాల ప్రైవేటు భూముల అవసరం ఉంది. వీటి కోసం 2015 ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వం భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ప్రతిపక్షాలతో పాటు స్థానికంగా కూడా కొంత వ్యతిరేకత వ్యక్తమయ్యింది. భూములిచ్చే రైతులకు మరింత ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలన్న ఆలోచనతో రాజధాని తరహాలో భూ సమీకరణకు కూడా అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూ సమీకరణ అంశంలో స్థానికులను చైతన్య పర్చడంలో అధికార యంత్రాంగం విఫలం కావడంతో పక్రియ నత్తనడకను తలపించేలా తయారయ్యింది. సేకరణ కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ 2016 ఆగస్టుతో ముగుస్తున్న పరిస్థితుల్లో 2017 ఆగస్టు వరకూ పెంచుతూ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ప్రభుత్వం ముందుగా పోర్టు పనులు ప్రారంభిచాలనే లక్ష్యంతో అందుకు అవసరమైన ఆరు గ్రామాల పరిధిలోని 2,282 ఎకరాలను సమీకరించాలని సూచించింది. అయినా ఇప్పటి వరకూ అందులో కేవలం 645 ఎకరాలను మాత్రమే సమీకరించగలిగారు. అనుబంధ పరిశ్రమల నిమిత్తం 12,144 ఎకరాలు సమీకరించాల్సి ఉండగా 1605 ఎకరాలు మాత్రమే సమకూరాయి. మరోపక్క పోర్టు పనులను దక్కించుకున్న గుత్తేదారు సంస్థ భూములు అప్పచెపితే వెంటనే పనులు ప్రారంభించేందుకు సంసిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేసింది. నోటిఫికేషన్ విడుదల చేసి రెండేళ్లు పూర్తి కావస్తున్నా సమీకరణ పక్రియ ద్వారా వచ్చింది కేవలం 2,251 ఎకరాలు మాత్రమే.

ఇంకా కావాలి..: పోర్టు, అనుబంధ పరిశ్రమల కోసం ఇంకా 12,206 ఎకరాల ప్రైవేటు భూములను సమకూర్చుకోవాల్సి ఉంది. కేవలం పోర్టు కోసమే అయితే 1,637 ఎకరాలు అవసరం. ప్రస్తుతం భూ సమీకరణ విషయం ఒక డుగు ముందుకు మూడడుగులు వెనక్కు అన్నట్టుగా తయారయ్యింది. మరోపక్క సేకరణ నోటిఫికేషన్ గడువు ఈనెల 29తో ముగుస్తోంది. దీంతో ప్రభుత్వం సేకరణ నోటిఫికేషన్‌ను మరో ఏడాది పొడిగించాలని నిర్ణయించింది. భూసేకరణ నోటిఫికేషన్ గడువును 2018 ఆగస్టు వరకూ పొడిగిస్తూ కలెక్టర్ లక్ష్మీకాంతం సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని భూ సమీకరణకే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. భూసేకరణ నోటిఫికేషన్ గడువు పొడిగించడం ద్వారా ఓడరేవు, పరిశ్రమల కోసం అవసరమైతే సేకరణ పక్రియను తెరపైకి తెచ్చేందుకు సిద్ధంగా ఉందన్న విషయాన్ని పరోక్షంగా తేటతెల్లం చేసినట్టే.

కలవరం..

(మొదటిపేజీ తరువాయి) అవసరమవ్వడంతో ఆమె భర్త చేయని ప్రయత్నం లేదు. ఇలాంటి సమయంలో రక్తనిధి కేంద్రాలు మరికొంత అదనంగా వసూలు చేస్తున్నాయి. ఓ, ఎ, బి, ఏబీ నెగెటివ్ గ్రూపుల రక్తం దొరకడం గగనంగా మారింది.

ప్రస్తుతం వార్డులు పెరగడంతో..

రాజధాని అవసరాల నేపథ్యంలో ప్రస్తుతం వార్డుల సంఖ్య కూడా పెరిగింది. బదిలీలపై వైద్యులు రావడంతో.. రోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. శస్త్రచికిత్సలూ పెరిగాయి. దానికి అవసరమైన రక్త సేకరణ మాత్రం పెరగలేదు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రం సిబ్బంది ప్రయత్నంతో నెలకు 200 యూనిట్ల వరకూ సేకరించగలుగుతున్నారు. గతంలో కొద్దిగా అటూఇటులో ఇది సరిపోయేది. ప్రస్తుతం మరో 400 యూనిట్ల వరకు అవసరం. పాత, కొత్త ఆసుపత్రులకు నెలకు 500-800 యూనిట్లకు పైగా రక్తం అవసరం అవుతుంది. గతంలో 300 యూనిట్ల వరకూ అవసరమయ్యేది. ప్రధానంగా ఆర్థో, గైనిక్ శస్త్రచికిత్సలకు రక్తం అవసరం ఉంటుంది. ఆరోగ్యశ్రీ వచ్చాక శస్త్రచికిత్సలు పెరిగాయి. జాతీయ రహదారిపై జరిగే ఏ ప్రమాదమైనా.. ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొస్తారు. ప్రమాద తీవ్రతను బట్టి రక్తం అవసరమవుతుంది. శస్త్రచికిత్సకు ముందు ఓ యూనిట్ ఎక్కించాలి. తర్వాత రెండు మూడు యూనిట్లు అవసరమవుతాయి. ఇటీవల రైలు ప్రమాదంలో కాళ్లు, చేతులు విరిగిపోవడంతో ఓ వ్యక్తికి 13 యూనిట్లు అవసరమయ్యాయి. ఒక్కో సర్జరీకి గైనిక్‌కు మూడు వరకూ అవసరం. రక్తం కొరత వల్ల ప్రైవేటు రక్తనిధి కేంద్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రైవేటు వారికి ఇదో పెద్ద ఆదాయ వనరుగా మారింది. దీనికోసం వారు పెద్దఎత్తున శిబిరాలను ఏర్పాటు చేసి రక్తం సేకరిస్తున్నారు. ప్రధానంగా కొన్ని కళాశాలలతోనూ ఒప్పందం చేసుకుని.. క్రమం తప్పక రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ రక్తనిధి తరపున సేకరించే సిబ్బంది కూడా పరిమితంగానే ఒకరిద్దరే ఉన్నారు. బడ్జెట్ కేటాయింపులు సైతం పెద్దగా లేవు. ఈ ఏడాదే తొలిసారి బడ్జెట్‌ను కేటాయించారు. దీంతో ప్రస్తుతం జిల్లాలోని కళాశాలలకు వెళ్లి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే.. ప్రైవేటు వాళ్లు చేసినంత ప్రచారం మాత్రం చేయలేకపోతున్నారు. కృష్ణా జిల్లాలో ఆరు నుంచి ఎనిమిది ప్రైవేటు రక్తనిధి కేంద్రాలు ఉన్నాయి. వీళ్లు సేకరించే రక్తమంతా.. ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు విక్రయిస్తారు. వీరికి శిబిరాల ఏర్పాటుకు అనుమతి ఉండడంతో విరివిగా సేకరిస్తుంటారు. ప్రైవేటు కేంద్రాలు సేకరించిన రక్తంలో 30శాతం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రికి ఇవ్వాల్సి ఉంటుంది. ఇదికూడా నిబంధనల మేరకు కొందరే ఇస్తున్నారు. తలసీమియా, హీమోఫీలియాతో బాధపడే వారికి ప్రభుత్వ, ప్రైవేటు రక్తనిధి కేంద్రాలు ఏవైనా ఉచితంగా రక్తం ఇవ్వాల్సి ఉంటుంది. ఇది కూడా సక్రమంగా అమలు జరగడం లేదు. రెడ్‌క్రాస్ లాంటి కొన్ని సంస్థలే ఇస్తున్నాయి.

అవసరమైనవి విభజించేందుకూ లేదు..

వ్యాధిని బట్టి రక్తాన్ని ప్లేట్‌లెట్స్, ఎర్ర, తెల్ల రక్తకణాలు, ప్లాస్మాగా నాలుగు కాంపోనెంట్స్‌గా విభజించి వాడాల్సి ఉంటుంది. డెంగీ బారిన పడిన వాళ్లకు ప్లేట్‌లెట్స్ అవసరమైతే వాటిని రక్తం నుంచి తీసి వాడతారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలా విభజించే పరికరాలు లేవు. కేవలం రక్తం మాత్రమే ఉంటుంది. దానిని తీసుకెళ్లి ప్రైవేటు కేంద్రాల్లో విడదీసి తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇదికూడా పేద రోగులకు పెనుభారంగానే మారుతోంది. కొందరు ప్రైవేటు రక్తనిధి కేంద్రాల వాళ్లు వారి దగ్గర ఉన్న రక్తం నుంచే విడదీసి ఇస్తారు. రోగులు తీసుకెళ్లే రక్తం తీసుకోరు. ఇది రెట్టింపు భారం మోపుతోంది.

కళాశాలలు స్పందించాలి..

కృష్ణా జిల్లాలో ఇంజినీరింగ్, డిగ్రీ సహా ఇతర కళాశాలలన్నీ కలిపి వందల సంఖ్యలో ఉన్నాయి. వీరిలో చాలామంది ప్రతి నెలా తప్పకుండా రక్తదానం చేస్తుంటారు. దీనిలో చాలావరకూ ప్రైవేటు రక్తనిధి కేంద్రాలకే ఇస్తున్నారు. అదే ప్రభుత్వ రక్తనిధి కేంద్రానికి అందజేస్తే.. పేద రోగులకు నేరుగా చేరుతుంది. ఉచితంగానే అందించేందుకు వీలుంటుంది. ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రంలో రక్తం పుష్కలంగా అందుబాటులో ఉంటే ప్రైవేటుకు వెళ్లాల్సిన అవసరం రోగులకు ఉండదు. స్వచ్ఛందంగా రక్తం ఇచ్చే దాతలు కూడా నేరుగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఇస్తే.. అది అవసరమైన వారికి చేరుతుంది. ప్రైవేటు వాళ్లు చేస్తున్నంత ప్రచారం ప్రభుత్వ యంత్రాంగం చేయలేకపోతున్న విషయాన్ని ప్రతి విద్యార్థి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మార్చి నుంచి జూన్ వరకూ రక్తం కొరత తీవ్రంగా ఉంటోంది. ఆ సమయంలో కళాశాలలకు సెలవులు ఉండడంతో ఇబ్బందులు ఉంటాయి. ఈ సమయంలో స్వచ్ఛందంగా దాతలు వచ్చి రక్తం ఇవ్వగలిగితే.. పేద రోగులకు ఉపయోగకరంగా ఉంటుంది. పాత ప్రభుత్వాసుపత్రిలోని రక్తం నిలువ చేసే కేంద్రంలో 450 యూనిట్ల వరకూ ఒకేసారి నిలువ చేసే సామర్థ్యం ఉన్న ఫ్రిడ్జ్‌లు ఉన్నాయి.

క్రీడా స్ఫూర్తితో విజయం కోసం కృషి చేయాలి

5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

నగర మేయరు కోనేరు శ్రీధర్



గౌరవ వందనం స్వీకరిస్తున్న విజయవాడ మేయర్ శ్రీధర్, చిత్రంలో కమిషనర్ నివాస్



మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు



విద్యార్థినుల నృత్యం



గెలుపుకోసం హోరా హోరీ



పోటీలో తలపడుతున్న కేరళ క్రీడాకారిణి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడా స్ఫూర్తితో విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర మేయరు కోనేరు శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ (స్త్రీ, పురుషుల) సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ భరతావని నుంచి విచ్చేసిన పలువురు క్రీడాకారులు, క్రీడాధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటల్లో ఓడినా నిరాశపడకుండా విజయం వైపు పయనించాలన్నారు. విజయవాడ నగరానికి క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ వంటి పలు జాతీయ పోటీలు నిర్వహించారన్నారు. ఆర్చరీలో నగరానికి చెందిన స్వర్గీయ చెరుకూరి లెనిన్, వెన్నం జ్యోతిసురేఖ, చదరంగంలో అర్జున, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి రాణించి నగరానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. వీఎంసీ ఆధ్వర్యంలో 28 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆయా పోటీల్లో పాల్గొనేందుకు అయ్యే ఖర్చులను నగర పాలక సంస్థ భరిస్తుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ఇదే స్టేడియంలో అంతర్జాతీయ షట్లర్ ప్రకాష్ పడుకొనే ఆడారన్నారు. నగరానికి చెందిన వెన్నం జ్యోతిసురేఖ విలువిద్యలో అర్జున అవార్డుకు ఎంపికవడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఫుట్‌బాల్, వాలీబాల్, జిమ్నాస్టిక్స్ క్రీడలతో మిళితమై ఉన్నదే సెపక్ తక్రా అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ సెపక్ తక్రా సమాఖ్య అధ్యక్షుడు ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ తక్కువ స్థలంలో ఆడే ఆటని రాష్ట్రంలో పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వహించామన్నారు. క్రీడా కోటాలో ఈ క్రీడను కూడా ప్రవేశపెట్టే విధంగా సహకరించాలన్నారు. మరో అతిథి శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ మాట్లాడుతూ పలు జాతీయ పోటీలకు నగరం వేదికగా మారిందన్నారు. ఇటీవల జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయన్నారు. 5వ దక్షిణ భారత సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ నిర్వహణకు శాప్ రూ.4లక్షలు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఛైర్మన్ బొండా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ క్రీడను నగరంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం నగర మేయరు ఛాంపియన్‌షిప్‌ను లాంఛనంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ముందుగా రంగురంగుల జెండాలు చేతబట్టి సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు అగ్రభాగాన నవడగా.. పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ అతిథులకు గౌరవ వందనం చేశారు. అనంతరం చిల్డ్రన్స్ మాంటిస్సోరి హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు 'స్వాగతం.. స్వాగతం.. సుస్వాగతం..'అంటూ స్వాగత నృత్యం అతిథులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో జాతీయ సెపక్ తక్రా సమాఖ్య కార్యదర్శి యోగిందర్ సింగ్ దహియా, సౌత్ జోన్ కన్వీనర్ డి.బాలమురుగన్, రాష్ట్ర క్రీడాధికారి, యోగా సమన్వయకర్త పి.రవీంద్రనాథ్, రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా సంఘం అధ్యక్షుడు పువ్వాడ బాలమురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.ఓబుల్‌రెడ్డి, ఛాంపియన్‌షిప్ కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి రమేష్, డీఎస్‌డీవో బి.శ్రీనివాసరావు, స్థానిక 17వ డివిజన్ కార్పొరేటర్ సీహెచ్‌సుజాత, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీదేవి



సీఈవోకు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా కె.శ్రీదేవి బాధ్యతలు చేపట్టారు. బాపట్లలోని విస్తరణ శిక్షణా కేంద్ర వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న ఆమెను జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. జడ్పీలోని సీఈవో కార్యాలయంలో సోమవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీలోని వివిధ విభాగాలకు చెందిన సూపరింటెండెంట్లు, సిబ్బంది సీఈవోను కలిసి అభినందనలు తెలిపారు.

నంద్యాల విజయం వైకాపాకు చెంపపెట్టు

రాబోయే ఎన్నికల్లో అఖండ విజయానికి నాంది ✤ పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపిన బచ్చుల



సమావేశంలో మాట్లాడుతున్న బచ్చుల అర్జునుడు

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: నంద్యాలలో తెదేపా విజయం వైకాపాకు చెంపపెట్టు అని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. రహదారులు భవనాల శాఖ అతిథిగృహంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన నంద్యాల విజయం పట్ల హర్షం ప్రటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరుకు, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థతకు నంద్యాల ప్రజలు నీరాజనం పట్టారన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు తమ నమ్మకాన్ని బహిర్గతం చేశారనడానికి నిదర్శనమన్నారు. తాను ప్రతిపక్ష నాయకుడిని అన్న విషయాన్ని కూడా మరిచి రాజకీయ విలువలకు తిలోదకాలిచ్చిన జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ఉచితానుచితాలు మరిచి చేసిన అభ్యంతరకర వాఖ్యలు నచ్చని నంద్యాల ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు. వచ్చే ఏడాది తమ ప్రభుత్వం వస్తోందనడమే కాకుండా తనకు తానే సీఎంగా సంబోధించుకుంటూ పగటికలలు కంటున్న జగన్ ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం మేలనీ, వచ్చే ఎన్నికల్లో వైకాపాకు కనీసం ఉనికి చాటుకునే పరిస్థితులు కూడా ఉండవన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అఖండ విజయానికి నంద్యాల విజయమే నాంది అన్నారు. నంద్యాలలో విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులకు, ప్రతిష్టాత్మక విజయాన్ని అందించిన నంద్యాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకుడు, అధికార ప్రతినిధి బూరగడ్డ రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రతిపక్షనేత జగన్, ఆపార్టీ నాయకులు స్థాయిని దిగజార్చుకుని ప్రభుత్వంపై అసత్య విమర్శలు చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించినా ప్రజలు తగురీతిన తీర్పు ఇవ్వడం హర్షణీయమన్నారు. పార్టీ కార్యదర్శి పీవీ ఫణికుమార్ మాట్లాడుతూ ఆర్థికలోటు ఉన్న రాష్ట్రంలో విద్యుత్తు, సాగునీటి సమస్యల నిర్మూలనకు చంద్రబాబు చేసిన కృషి ఎవరూ మరువలేనిదన్నారు.

31 నుంచి విద్యాశాఖ డివిజన్ సమావేశాలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో డివిజన్ల వారీగా ఉప విద్యాశాఖాధికారులు, ఎమ్మీవోలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలకు ఈ నెల 31 నుంచి సెప్టెంబరు 3 వరకు సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు. మచిలీపట్నం డివిజన్‌లో ఆగస్టు 31న, నందిగామ, విజయవాడ డివిజన్లకు సెప్టెంబరు ఒకటిన, నూజివీడు డివిజన్‌కు సెప్టెంబరు 2న, గుడివాడ డివిజన్‌కు 3న సమావేశాలు నిర్వహించనున్నారు. చిట్టిచేతులు చక్కని రాతలు, పాఠశాల మౌలిక వసతులు, పాఠశాల యాజమాన్య కమిటీల సమావేశాలు, స్వచ్ఛ కృష్ణా... సుందర పాఠశాల, మరుగుదొడ్ల నిర్వహణ, నిరంతర సమగ్ర మూల్యాంకనం, మధ్యాహ్న భోజనం, స్వీకారం పథకాలపై ఇన్‌ఛార్జి డీఈవో డి.దేవానందరెడ్డి ఆయా డివిజన కేంద్రాల్లో సమీక్షించనున్నారు.

విద్యుత్తు ఒప్పంద కార్మిక సంఘాల సమ్మె నోటీసు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: విద్యుత్తు ఒప్పంద కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 30 తరువాత ఏ రోజైనా సమ్మె చేపట్టనున్నట్లు విద్యుత్తు ఒప్పంద కార్మిక సంఘాలు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం సాయంత్రం విద్యుత్తు ఎస్ఈ ఎన్.వెంకటేశ్వర్లును కలుసుకుని సమ్మె నోటీసు ఇచ్చినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఒప్పంద కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరినీ ఈపీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం నిమిత్తం ఆగస్టు 16న ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీలకు, ఆగస్టు 23న ఎస్పీడీసీఎల్, ఈపీడీసీఎల్ సీఎండీలకు రాష్ట్ర ఐక్య కార్యాచరణ వేదిక సమ్మె నోటీసులు అందించినట్లు తెలిపారు. తాజాగా కృష్ణా జిల్లాలోని విద్యుత్తు ఒప్పంద కార్మిక సంఘాల తరపున ఎస్ఈ, సీఈలకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎం.బాలకాశి, ఎన్.హెచ్.శ్రీనివాస్, వై.నరసింహారావు, ఎల్.రాజు, జె.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్- **నక్షత్రం**, రేవతి- **ఫిదా**, మినీరేవతి- **లై**, శ్రీవినాయక్- **జయ జానకి నాయక**, సిరికృష్ణ- **అర్జున్‌రెడ్డి**, సిరివెంకట్- **వివేకం**, వెంకటేశ్వర- **నేనే రాజు నేనేమంత్రి**, రాంశాంతి- **గౌతమ్‌నంద**, రామరాజు- **ఆనందోబ్రహ్మ**, బృందావన్- **వివిపి-2**

నియోజకవర్గంలో నేడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మేకావానిపాలెం, మాచవరం, పోతేపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ★ మచిలీపట్నం మండల పరిధిలోని సుల్తానగరం ఆంజనేయస్వామి దేవాలయంతో పాటు పలు ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించనున్నారు. ★ తెలుగు భాషోద్యమ సమాఖ్య ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు.

ప్రజారోగ్యంపై

చిన్న చూపా...

గత నెల రోజుల నుంచి పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. రోజుకు 30-40 మందికి పైగా జిల్లా ఆసుపత్రిలో చేరుతున్నారు. దీనికి మూలకారణం పారిశుద్ధ్యం, దోమలు, కలుషిత నీరే. పట్టణంలో పారిశుద్ధ్య చర్యలు అంతంతమాత్రంగా ఉన్నాయి. ప్రజలు సైతం ఎక్కడపడితే అక్కడ చెత్త .. వ్యర్థాలను పోస్తున్నారు. వాటిని సకాలంలో తొలగించాల్సిన పురపాలిక కార్మికులు కూడా ఆలస్యం చేయడంతో వాటి నుంచి దుర్వాసన వెలువడి వివిధ వ్యాధులు రావడానికి కారణమవుతుంది.

– న్యూస్‌టుడే, భాస్కరపురం

స్థానిక రాడార్‌కేంద్రం సమీపంలో తాగిన కొబ్బరిబొండాలను గుట్టలు గుట్టలుగా పారబోశారు. దీనివల్ల వాటిలో వర్షపునీరు చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి. పలు మార్లు పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శివారు ప్రాంతం కావడం అడిగేవారు లేకపోవడంతో కొందరు వ్యాపారులు ఖాళీబొండాలను ఇక్కడ పారవేయడంతో సమీప ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. ఆదర్శనగర్‌లో డ్రెయినేజి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇళ్లలో వాడుక నీరు, వర్షపునీరు ఇళ్ల మధ్యలోనే ఉండిపోతుంది. దీంతో జ్వరాలు ప్రబలుతున్నాయని ఆయా ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. సమీపంలోని ఏడవ వార్డులోనూ వర్షపు నీరు,గృహాల్లోని వాడుక నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది.

వ్యాధులు ప్రబలుతున్నాయని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు సక్రమంగా పారేలా డ్రెయినేజి వ్యవస్థ మెరుగుపరచాలని కోరుతున్నారు. విశ్వబ్రాహ్మణకాలనీ, లక్ష్మణరావుపురం, ఆర్‌టీసీ కాలనీ, ఎల్‌ఐసీ కాలనీ, ఇందిరమ్మకాలనీల్లోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ అధిక సంఖ్యలో కూలీలు,పేదలు ఉండటంతో అనారోగ్యం వస్తే సంపాదన మొత్తం ఆసుపత్రి ఖర్చులకే సరిపోతున్నాయని వారు వాపోతున్నారు



విశ్వబ్రాహ్మణ కాలనీలో పచ్చగా మారిన వర్షపు నీరు



ఆదర్శనగర్‌లో ఇళ్ల మధ్యకు చేరిన మురుగు

పాలకులు పట్టించుకోవడం లేదు...



రాడారు కేంద్రం సమీపంలో గుర్తు తెలియని వ్యాపారులు రాత్రి సమయాల్లో ఖాళీ కొబ్బరిబొండాలు పారబోస్తున్న విషయం నా దృష్టికి వచ్చింది. దీనిపై ఎన్ని సార్లు చెప్పినా పాలకులు పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదు. మా వార్డుకు అవసరమైన సిబ్బంది లేకపోవడంతో వార్డులో పారిశుద్ధ్య సమస్య నెలకొంది. వార్డులో సిల్టు తొలగించడం ఇంకా మొదలే కాలేదు. అవసరమగు సిబ్బందిని తక్షణమే నియమించాలి.

- ఎనిమిదవ వార్డు కౌన్సిలర్, గూడవల్లి నాగరాజు



రాడారు కేంద్రం సమీపంలో పారబోసిన ఖాళీ కొబ్బరి బొండాలు

కాలనీ కబుర్లు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని మగ్గాల కాలనీలోగల చిరంజీవి విగ్రహం సమీపంలో డ్రెయినేజీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. డ్రెయినేజీ లేకపోవడంతో పందులు సంచరిస్తున్నాయని సంబంధిత అధికారులు,పాలకులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

● ఆంధ్ర జాతీయ కళాశాలలో కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు క్రీడా మైదానంలో అంతా నీరు నిలిచిపోయింది. వెంటనే మైదానాన్ని మెరక చేయించాలని పలువురు విజ్ఞప్తిచేస్తున్నారు. ● పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తకుండీలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. జనావాసాల మధ్య హోటళ్ల కారణంగా చెత్తచెదారాలు వేస్తున్నారని, గాలికి ఎగిరి ఇళ్లలోకి చేరుతున్నాయని తెలుపుతున్నారు. ● బస్‌స్టాండ్ సమీపంలోని సామూహిక మరుగుదొడ్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ప్రజలు,ప్రయాణికుల అవసరార్థం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అవీ.. ఇవీ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మేకావానిపాలెం గ్రామంలో రహదారులను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ★ గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మంగినపూడి బీచ్‌లో భక్తులు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ★ రోల్డ్‌గోల్డ్ కవరింగ్ చేసేటప్పుడు దాని తాలూకు వ్యర్థాలు పోతేపల్లి గ్రామంలో డ్రెయిన్లలో వేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి చర్యలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు. ★ బొర్రపోతుపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

రైతుబజారు కూరగాయల ధరలు (నిన్నటివి)

ధరవరలు

కిలో రూపాయల్లో..

వంగ 28 బెండ 10, దొండ 20, టమాట 30, సొర 08, 10, దోస 12, బంగాళదుంప14, పచ్చిమిర్చి 20, బీర 14, బీట్‌రూట్ 26, బీన్స్ 52, అలసందలు 20, చిలకడదుంప 30, క్యాబేజీ 18, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 14, కంద 24, కీరదోస 20, క్యాప్సికం 42, ఉల్లిపాయలు 23, క్యారెట్ 44, కొత్తిమీర 15, 05, గోరుచిక్కుడు 20 మంగళవారం ఉదయం 7గంటలవరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్‌ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.



లక్షమోదక హోమం నిర్వహిస్తున్న వేదపండితులు



జవ్వారుపేటలో గణనాథునికి భక్తుల పూజలు



చిట్టిపిల్లారయ్య దేవాలయంలో ఆకట్టుకున్న నృత్యప్రదర్శన



బ్రహ్మపురంలో సువాసినుల భక్తిగీతాలాపన

గణనాథా నమోస్తుతే

పట్టణపరిధిలోని ఆయా ప్రాంతాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను వివిధ అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. బ్రహ్మపురం గణపతి ఆలయంలో పలువురు సువాసినులు చేసిన భక్తిగీతాలపన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. భాస్కరపురం వినాయకుని గుడిలో లక్షమోదకహోమాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. జవ్వారుపేట, మినర్వాథియేటర్‌తోపాటు వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన విగ్రహాలవద్ద దంపతులు పూజలు జరిపించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. బుట్టాయిపేట చిట్టిపిల్లారయ్య దేవాలయంలో టి.రాజేశ్వరి, పి.ఉదయశ్రీ, రాజశ్రీ, హర్షిత, హస్మితలు చేసిన నాట్యప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

- న్యూస్‌టుడే, గొడుగుపేట

మచిలీపట్నం

కంకటావ విద్యార్థికి ట్రిపుల్ ఐటీ సీటు

కంకటావ (గూడూరు గ్రామీణం), న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థి జంగం కార్తీక్ ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో సీటు దక్కించుకున్నాడు. ఈ విద్యార్థిని గ్రామ సర్పంచి గోళ్ల శేషుకుమారి, గురిజేపల్లి సర్పంచి దోనేపూడి రత్నకుమారి, ప్రధానోపాధ్యాయని సరళాదేవి తదితరులు అభినందించారు.

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న డా.ఉడత్తు శ్రీనివాసరావు

భాస్కరపురం, న్యూస్‌టుడే: ప్రతి ఉపాధ్యాయుడికి ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలని ప్రముఖ వైద్యుడు డా. ఉడత్తు శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలోని రీజనల్‌క్యాంపు సైట్‌లో సౌట్స్ మాస్టర్లకు (55)మందికి ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ డేంజర్, బ్రీతింగ్, ఎయిర్ సర్క్యులేషన్ తదితర ప్రథమ చికిత్సల్లో భాగమైన వాటిని ఉపాధ్యాయుల చేత చేయించి అవగాహన కల్పించారు. కుక్కకాటు,పాముకాటు, నీటిలో మునిగినప్పుడు చేయాలిత్సిన ప్రథమ చికిత్స గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె.కైలాసపతి, ఐ.శ్రీనివాసరావు, జి.రాజు,రజియాబేగం, బి.వెంటేశ్వరరావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాల గురించి తెలిపేందుకే సదస్సులు



లాకళాశాల సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజీవ్



లిటిల్ ఫ్లవర్‌స్కూల్ సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వరరెడ్డి

గొడుగుపేట,న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడే జీవనం సాగించాల్సి ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీఆర్ రాజీవ్ అన్నారు. పట్టణంలోని లా కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాన్ని అభ్యసించడం చాలా ఉన్నతమైన విషయమని అన్నారు. కొంతమంది నేరం అని తెలియక చేశామని చెబుతుంటారని, తెలియక చేసినా తెలిసి చేసినా నేరం నేరమేనని తెలిపారు. చట్టాల గురించి ప్రజలకు తెలియజేయడానికే ఆయా ప్రాంతాల్లో సదస్సులు నిర్వహిస్తున్నామని, అర్హులైనవారికి సంస్థ ఉచిత న్యాయసహాయాన్ని అందిస్తుందని చెప్పారు. న్యాయవ్యవస్థలోకి రాబోతున్న విద్యార్థులు న్యాయశాఖ అందిస్తున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషిచేయాలని సూచించారు. న్యాయవాది చీలి మునలయ్య, లా కళాశాల ప్రిన్సిపల్ రాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

★ పట్టణపరిధిలోని లిటిల్‌ఫ్లవర్ ది లీడర్ స్కూల్లో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వెంకటేశ్వరరెడ్డి పాల్గొని విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కొందరు బాలబాలికలను ప్రలోభపెట్టి భిక్షాటనలు, దోపిడీలకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు మందలిస్తే కొంత మంది చిన్నారులు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏంచేయాలో తెలియ ఇబ్బందులు పడుతుంటారని తల్లిదండ్రులు చెప్పేది పిల్లల మంచికోసమేనని తెలిపారు. న్యాయవాది చీలిమునలయ్య బాల్యవివాహాలు, మోటారు వాహనాలచట్టం గురించి వివరించారు. న్యాయవాది అజ్మతున్నీసా, ప్రిన్సిపల్ పౌజన్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

ఆకివీడు గ్రామ కాపురస్తులు నా క్లయింటు పిడిగే జాన్‌రత్నప్రవీణ్ S/o Late శామ్యూల్ వరప్రసాద్ గారి తరపున తెలియజేయునది ఏమనగా

ది. 23-08-2017వ తేదిన ఈనాడు వార్తాపత్రికలో శ్రీమతి ఎం.బి. భవాని బి.కాం. ఎల్.ఎల్.బి. అడ్వకేట్ (భీమవరం) వారు ఇచ్చిన ప్రకటనకు సమాధానం.

మా ప్రకటనలో తెలియజేసినటువంటి మీ క్లయింట్లు భీమవరం గ్రామ కాపురస్తులు 1. వేగేశ్న వెంకటరామరాజు గారి కుమారుడు కృష్ణంరాజు 2. పత్సమట్ల కొండరాజు గారి కుమారుడు రంగరాజు 3. మంతెన రామరాజు గారి కుమారుడు సూర్యనారాయణరాజు మచిలీపట్నం గ్రామ కాపురస్తులు 4. కోసూరి వెంకటాచలం గారి కుమారుడు మాదవ వెంకటకృష్ణ 5. తోట వెంకటేశ్వరరావు గారి కుమారుడు రమేష్‌బాబు 6. పెన్మెత్స గోపాలరాజు గారి కుమారుడు సుబ్బరాజులు మీ ప్రకటనలో వ్రాసిన మాదిరిగా కృష్ణాజిల్లా మచిలీపట్నం టౌన్ ఆనందపేట కాపురస్తులు తుల్లిమిల్లి సునందనరాజు గారి భార్య 1. గుమ్మడి ఫ్లోరీమేరీడైన రత్నబాయి. గుమ్మడి చార్లెస్ జాన్ గారి కుమారుడు 2. జాన్ వెంకటరత్నం, గుమ్మడి మాన్యుల్‌జాన్ గారి కుమారుడు 3. విల్సన్‌జాన్, 4. గుమ్మడి జాకబ్ వారలవద్దనుండి క్రయం ఖరారు చేసుకొన్నట్లుగా వ్రాసిన విషయము చట్టవిరుద్ధము. మీ నోటీసులో తెల్పిన గుమ్మడి ఫ్లోరీమేరీడైన రత్నబాయి వగైరాలకు సదరు ప్రకటన షెడ్యూల్‌లోని ఆస్తియందు వార్లకు ఎటువంటి హక్కులు లేవు. సదరు షెడ్యూల్ ఆస్తి ఆ నలుగురి స్వాధీనంలో ఎన్నడునూ లేదు.

సదరు ఆస్తి పిడిగే శామ్యూల్ వరప్రసాద్ గారికి వారి పితరులనుండి అనువంశికముగా సంక్రమించిన ఆస్తియై ఉన్నది. వార్లకు షెడ్యూల్ ఆస్తిపై దస్తావేజులు లోగడనుంచి కలవు. సదరు షెడ్యూల్ ఆస్తి పూర్వము నుండి వీరి స్వాధీన భుక్తములలో ఉన్నది. సదరు ఆస్తిలో కొంతభాగము లోగడనే విక్రయించి ఉన్నారు. వారి వద్ద అన్ని రకముల దస్తావేజులు కలవు. పిడిగే శామ్యూల్ వరప్రసాద్ గారికి మాత్రమే సదరు షెడ్యూల్ ఆస్తిపై సర్వ హక్కులు కలవు. వారి మరణానంతరము వారి ఏకైక కుమారుడైన మా క్లయింట్ పిడిగే జాన్ రత్నప్రవీణ్‌కు సంక్రమించినది. కావున సదరు షెడ్యూల్ ఆస్తిని మీ క్లయింట్లు క్రయం పొందకూడదనియు మరియు మీ నోటీసులో తెలిపినటువంటి దాఖలా ఆస్తి షెడ్యూల్ కులం వారికి చెందినది. కావున మీ క్లయింట్లుకు ఎటువంటి హక్కులు లేవనియు అయినప్పటికీ చట్టవ్యతిరేకముగా వ్యవహరించినచో మీ క్లయింట్లపై తగు సివిల్‌క్రిమినల్ మరియు ఎస్సీ, ఎస్టీ (పిఓఎ) చట్ట ప్రకారము తగిన చర్యలు తీసుకోబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సం/- **S.B.V. KUMAR,** (Benarji) M.A.,LL.B
Advocate, Bhimavaram, W.G.dt., A.P.
Cell: 94406 44116

మచిలీపట్నానికి పూర్వ వైభవం



నోబుల్ కళాశాలలో పోటీల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న చైర్మన్, ప్రిన్సిపల్ తదితరులు

గొడుగుపేట, న్యూస్‌టుడే: మచిలీపట్నానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కోర్సును ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగంపై యువత మక్కువ చూపుతున్నారని అన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లోని యువతకు అందుబాటులో వ్యవసాయ సంబంధిత కోర్సులు రావడంపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మచిలీపట్నం విద్యాకేంద్రంగా విరాజిల్లుతుందని అన్నారు. కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జీరంగా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఈ పాలిటెక్నిక్‌లో 40 సీట్లు ఉన్నాయని, సీట్ల భర్తీప్రక్రియ జరుగుతుందని ప్రిన్సిపల్ హరీష్ తెలిపారు. కరస్పాండెంట్ కేవన్ వీడీవీ ప్రసాద్, కళాశాల ఫౌండర్‌సభ్యులు కోపల్లె హనుమంతరావు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్ కుటుంబరావు, సుబ్బారావు, శారదాదేవి, రాజబాబు, పద్మజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు విద్యార్థులకు ప్రవేశ పత్రాలు అందించారు.

పర్యాటక అభివృద్ధికి కృషి

ప్రభుత్వం పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తుందని మున్సిపల్ చైర్మన్ బాబాప్రసాద్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని నోబుల్ కళాశాల చరిత్రవిభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ మాట్లాడుతూ మచిలీపట్నంలో బీచ్‌తోపాటు గిలకలదిండి, బందరుకోట ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పీవీ అనీల మాట్లాడుతూ కళాశాలలో ఈనెల 30, 31 తేదీల్లో దేశంలోని టూరిజం ప్రదేశాలపై పెయింటింగ్, క్విజ్, ఫొటోగ్రఫీ, పేపర్ ప్రజంటేషన్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈపోటీల్లో పట్టణంలోని ఆరు కళాశాలల విద్యార్థులు పోటీపడతారని ఇందులో గెలిచిన వారు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని అన్నారు. చరిత్రశాఖాధిపతి జాషువా అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో గణితవిభాగాధిపతి ఎంజె శుభకర్, రాజనీతిశాస్త్రవిభాగాధిపతి ఆనందరాజు, రంగారావు తదితరులు ప్రసంగించారు. అనంతరం పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

చైతన్య యాత్రలో పాల్గొనాలని పిలుపు

భాస్కరపురం, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్రవ్యాప్త చైతన్య యాత్రకు అగ్రిగోల్డ్ బాధితులంతా తరలిరావాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కృష్ణాజిల్లా నాయకులు పిలుపునిచ్చారు. చైతన్య యాత్రలో భాగంగా సోమవారం సాయంత్రం స్థానిక కోనేరు సెంటరులో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ, పలు పోరాటలు అనంతరం మార్చి 23న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు సెప్టెంబరు 15 వరకు జరగనున్న చైతన్య యాత్రలో బాధితులు పాల్గొని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.



కోనేరు సెంటరులో అగ్రిగోల్డ్ బాధితుల ర్యాలీ

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

READYMADE & TEXTILES

శారీస్
కలకత్తా వర్క్ నెట్ శారీస్ ~~1895/-~~ 1075/-
బనారస్ చందేరి ప్రింట్ ~~1295/-~~ 895/-
ఫ్యాన్సీ చందేరి శారీస్ ~~975/-~~ 375/-
2 ముక్కల చీరలు 145 నుండి
సూర్య కట్ పీసెస్
కళానికేతన్ ప్రక్క సందు, బందరురోడ్, VJA-10
ఫోన్: 0866-2483922/23

AUTOMOTIVE

VEHICLES FOR SALE

కుశలవ ఫైనాన్స్ నందు AP16DA0477 (2015) XUV 500 కారు, 2016 Hero, TVS, Honda ద్విచక్రవాహనంలు అమ్మకమునకు కలవు. ✆ 98856 61177, 99637 33456.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97054 98444.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 98483 43452.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్లాస్టిక్ పరిశ్రమ – మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 95818 45120.

ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు కోవే అను సంస్థ నందు EDP శిక్షణ Sep 6-16 వరకు ఆసక్తి కలిగిన వారు కోవే కార్యాలయంలో పేరు నమోదు చేయించుకోగలరు. ✆ 2485649, 94941 53949.

BUILDING & CONSTRUCTION

ARCHITECT & ENGINEERS

ఆన్‌లైన్‌లో బిల్డింగ్ ప్లాన్లు కార్పొరేషన్/ CRDA పరిధిలో అప్రూవల్ చేయించబడును. వాస్తు, Ln.N. సుధాకర్, Govt, ఆథరైజ్డ్ పర్సన్. ✆ 93973 41745.

EDUCATION

ప్రభాస్ కాలేజ్ VJA: Distance లో BA, B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV. ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్ Dec-2017 ✆ 2532525, 94418 02525.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

HOME TUITIONS

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

HOME NEEDS

MOSQUITO SCREENS

Image **మస్కిటోనెట్స్** డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

MARRIAGE SERVICES

FUNCTION HALLS

సాయిబాలాజీ కళ్యాణవేదిక MG రోడ్, పోరంకి. బర్త్‌డే, పంచెలు, ఓణీలు, ఎంగేజ్‌మెంట్ మొదలగు ఫంక్షన్స్‌కు 200 మందికి బఫెట్ మీల్స్‌తో ప్యాకేజీ 99,999/-లు (పగలు మాత్రమే) ✆ 92464 72573.

PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్‌హోమ్ వృద్ధులకు, మంచాన ఉన్నవార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

శ్రీలలిత హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

PAYING GUEST ACCOMN.

GUEST HOUSE

విజయవాడ జయప్రకాష్ నగర్‌లో 2 BHK మరియు కారిడార్‌తో 4 A/Cలు, డైనింగ్, 2 సోఫాసెట్స్, 3 బెడ్స్, గీజర్, TVతో నెలవారీగా గెస్ట్‌హౌస్‌కు అద్దెకు. ✆ 93477 77447.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

S.Ft. 2,800/-లకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (VJA), IT పార్కు వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2&3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. 94401 20033, 73372 43565.

2 BHK Under Construction Flats and Commercial Space in Currencynagar are for Sale ✆ 91004 42647, 43.

2BHK Budjet Flats in Ramavarappadu & Nidamanuru for Sale. Loan Facility available. ✆ 91004 42651, 91004 42642.

VJA సింగ్‌నగర్ బ్రిడ్జివద్ద గృ॥ప్ర॥ సిద్ధమైన 2BR క్వాలిటి ఫ్లాట్స్ 38L, KLU దగ్గర ఫుల్లీ ఫర్నిష్డ్ S.Ft. 3500/-, మురళీ నగర్ W/F, 2 BR 34L, కామినేని వద్ద 2,3 BR 42L & 58L. ✆ 95427 56666.

PLOT FOR SALE

అమరావతి, కంచికచర్ల బైపాస్‌కి దగ్గర్లో W/N 622 చ॥గ॥, 431 చ॥గ॥ & W/F 202 చ॥గ॥ అమ్మబడును. ✆ 89777 11119.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

LEASE / RENT

VJA BRTS రోడ్ మోడరన్ సూపర్ మార్కెట్ జంక్షన్ చెర్రీస్ బార్ ఎదురుగా G+3 బిల్డింగ్ సుమారు 6 వేల చ.అ. పార్కింగ్ సౌకర్యంతో బ్యాంకులు/ ఆఫీసులకు విడిగా/మొత్తంగాగాని లీజుకు ఇవ్వబడును. ✆ 90001 91144.

TO-LET

SLV అంజని హైట్స్, Opp: పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ అన్ని సౌకర్యాలతో గేటెడ్ కమ్యూనిటీలో 3 BHK ఫ్లాట్స్ అద్దెకు కలవు. ✆ 99122 43303, 91776 66066.

రాఘవయ్యపార్కు ఎదురుగా బందరురోడ్డులో 575 చ॥అ॥ స్థలం 1వ ఫ్లోర్ ఆఫీసు, బ్యాంకులకు కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. సెల్: 98481 25471.

విజయవాడ పోరంకి ప్రభునగర్, బొప్పన హాస్పిటల్ వెనుక 3 బెడ్‌రూమ్ Flat అద్దెకు కలదు. వివరాలకు: 96403 31999.

COMMERCIAL

బందరురోడ్డు కళానికేతన్ ప్రక్కన 3500 S.Ft గల కమర్షియల్ 5th ఫ్లోరు అన్ని సౌకర్యములతో కార్పొరేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్ర: 95053 31020.

JOBS

Wanted Telecallers 2 "Y" Exp. Female Non Locals Only. Accomidation Free Per Month 30,000/- Machilipatnam. ✆ 95150 48039.

సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం+కమీషన్ మరియు టీం ఉన్న ఏజెంట్లు కావలెను. ✆ :89995 55666, 90006 16677.

Wanted English Teacher for Classes upto 5th. Salary: 10K - 12K. Whatsapp Biodata/Call 94405 79922. Abhyasa Vidyalayam, Gunadala, VJA.

Wanted Female for Table Work in Whole Sale Footwear Shop. Q: Inter/ Degree Deepak Footwear, Hanumanpet, VJA. ✆ 92472 72321.

Wanted English, PS, NS Teachers for High School. Contact: Tummala Ratna Sai Ushodaya School, Gudivada. ✆ 95818 16789.

Wanted for Fast Growing Maharashtra based organic Agro Chemicals company needs Dynamic candidates for Marketing Products in Andhrapradesh Post: Area Manager, Sales Officer, Sales Representative Qualification: Agri Diploma or B.Sc. Agri with Experience. Contact: 9689908436 Email: kploffice@gmail.com web site: www.krushitek.com

Leading Cosmotic Clinic Require Good Looking Female Manager & Pro M/F Receptionist, Therapist. Attractive Salary Freshers also Apply. ✆ 97040 42555.

Hurry Up!! Earn min Rs. 10,000/- with No Target Jobs in Reliance Nippon Life Insuracne, Elite CDA, Requires only Females for Telecaller, Tele Team Leader, Sales Officer, Admin & Receptionist, No Education Bar, Freshers are Welcome. Part Time Job also Available. Walk-in Toady & Tomorrow @ Moghalrajpuram, Vijayawada. 10am - 4pm. 7993987789/ 9866494459

Wanted Sales Manager & Executive. Preferable Exp Candidates in Milk Product. 2 Wheeler Must. Salary + TA + DA. ✆ 91000 66512.

Accountant Required M/F Exp in Tally/ Wings Software, Comp Knowledge Returns Filing & Stock Maintenance. ✆ 99631 85599.

Wanted Full Time Tally Faculty Knowledge in Multimedia will Be an Added Advantage, Benz Circle, Vijayawada. ✆ 99666 82888.

1500 లకే డి.టి.పి, ఫొటోషాప్ ఇంటర్‌నెట్ టైపింగ్ కోర్సులు నేర్పించి 10,000/-ల ఉద్యోగం ఇప్పించబడును. Contact: 99851 53399.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

ఒక పాన్ ఇండియా బెస్ట్ MNC లాజిస్టిక్స్ కంపెనీ అయిన ఎగ్జిమ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ తమ విజయవాడ బ్రాంచి కొరకు 5-8 సంవత్సరాల అనుభవమున్న బిజినెస్ డెవలప్‌మెంట్ (ట్రాన్స్‌పోర్టేషన్ / ఫ్రైట్ ఫార్వర్డింగ్) & ట్రాఫిక్ సిబ్బంది కొరకు అన్వేషిస్తున్నది. ఆసక్తిగల అభ్యర్థులు 9238089018 పై సంప్రదించవచ్చు. లేదా తమ CV లను hr@eximlogistics.in కు పంపవచ్చును.

Male Hostel Incharges మరియు Asst Hostel Incharges కావలెను. Salary: 6000/- to 10000/- plus Food and Accomidation కల్పించబడును. Age: 23plus Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 92487 33340.

డేటాఎంట్రీ ఆపరేటర్స్ (పురుషులు మాత్రమే) కావలెను. పూర్తి బయోడేటాతో సంప్ర: F.No-104, HRT ఎలిగెన్సీ సీతారామనగర్, చైతన్య స్కూల్ ప్రక్కన పటమటలంక, విజయవాడ-10. ✆ 70957 52255.

Promotional Executives గా చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18-25. Qul: Inter/ Degree. ✆ 90007 14836.

జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కార్యనిర్వాహకులు (స్కూల్స్ విజిట్)గా చేయుటకు M/F మరియు టీచర్స్ కావలెను. సమతా హిందీ ప్రచార విభాగ్, ✆ 94406 60126, 0866- 2436566.

1 టౌన్ న్యూవెల్‌కమ్ ఫాస్ట్‌ఫుడ్స్ నందు క్యాషియర్‌లు, స్టాల్‌బాయ్స్ వెంటనే కావలెను. టిఫిన్ + భోజనం + జీతం. సంప్ర: 93941 61514.

కాలేజి విద్యా సంస్థలో గల క్యాంటీన్‌లో వర్కు చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. VJA, బెంజిసర్కిల్. ✆ 88861 34444.

గవర్నరుపేటలోని ప్రముఖ హోల్‌సేల్ ఆటోమొబైల్ షోరూంలో పనిచేయుటకు హెల్పర్స్ (స్త్రీ/పు) కావలెను. అ: 10వ తరగతి/ ఇంటర్. ✆ 99498 06367.

విఘ్నేష్ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ హాస్పటల్‌కి B.Com/ M.Com అర్హత కలిగిన రిసెప్షన్ ఇన్‌చార్జ్ మరియు పార్ట్‌టైమ్ అకౌంటెంట్ కావలెను. ✆ 0866 - 6631234.

ప్రముఖ కంపెనీలో గుడివాడ రూరల్ ఏరియాస్‌లో పనిచేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను. Ph: 95054 80331.

VJA లోని లోన్స్ & భీమా బెస్ట్ MNCకి పర్మినెంట్ & పార్ట్‌టైం ఎంప్లాయీస్ M/F కావలెను. Q: ఇంటర్ to డిగ్రీ, వ: 23 to 36, Sal: 5K to 18K, ESI, PF. ✆ 80745 99880.

DRIVERS

విజయవాడలో హెవీ లైసెన్స్ కలిగివుండి, అనుభవముగల డ్రైవర్ అర్జెంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. ✆ 99497 01249.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రో॥ 7200/- 10-9 & 15-9 ★ కాశీమినిటూర్, కాశి, ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్7674806567

కావేరి పుష్కర యాత్ర ది.20/9/17, 4రో॥ 12 క్షే॥ A.C బస్సు 4,500/- N/ A.C బస్సు 3,500/- రూ.1 పూ॥భో॥, 2 పూ॥ టిఫిన్ (కాణిపాకం, శ్రీరంగం, చిదంబరం మొ॥) ✆ 94917 28869.

ఉపాధ్యాయ నియామకాలకు నమూనా పరీక్షలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా నడుస్తున్న గిరిజన సంక్షేమశాఖ గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు ఈనెల 30వ తేదీ నుంచి సెప్టెంబరు 1వ తేదీ వరకు నమూనా పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా నోడల్ అధికారి ఎస్.కె.హజీరా తెలిపారు. గతంలో ఈ నియామకాలకు దరఖాస్తులు స్వీకరించామని, అర్జీ చేసుకున్న అభ్యర్థులకు విజయవాడ పటమట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో అధికారుల సమక్షంలో నమూనా బోధన చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా రోజుల్లో ఉదయం 9గంటల నుంచి జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు తమకు చరవాణిలో తెలిపిన తేదీల్లో విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆమె సూచించారు. ఇతర వివరాలకు సంబంధిత అభ్యర్థులు 99084 53580 నంబరులో సంప్రదించాలని చెప్పారు.

సంస్కృతి పరిరక్షణకు కృషి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని



ప్రసంగిస్తున్న మంత్రి కామినేని, పక్కన కచేరి చేస్తున్న మల్లాది సోదరులు

సత్యనారాయణపురం, (విజయవాడ) న్యూస్‌టుడే: భారతీయ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంకితభావంతో కృషి చేస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల ప్రాంగణంలో జరిగిన మల్లాది సోదరులు శ్రీరాంప్రసాద్, రవికుమార్‌ల గాత్రయుగళ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటితరం వారికి ప్రాచీన సంస్కృతిపై అవగాహన లేకపోవడం సమాజానికి మంచిదికాదన్నారు. పాశ్చాత్య సంస్కృతిపై వ్యామోహం పనికిరాదన్నారు. ముఖ్యంగా యువత ఈవిషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండి సనాతన సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూచిపూడి నృత్యానికి ఇచ్చే ప్రాధాన్యాన్ని, సంగీతానికి కూడా ఇచ్చేవిధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మోదుమూడి సుధాకర్, డాక్టర్ జి.వి.ఎస్ చౌదరి, డాక్టర్ మన్నెం గోపీచంద్, సి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కచేరి...మల్లాదిసోదరులు తమగాత్ర యుగళంతో శ్రోతలకు శ్రవణానందం కలిగించారు. పలువాగ్గేయకారుల రచనలు, జలజాక్షి, రంగనాథుడే, కోటినదులు వంటి పలు కీర్తనలను ఆలపించి సంగీత ప్రియులను అలరించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి: మేయర్

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టే వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని మేయర్ కోనేరు శ్రీధర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రాంగణంలో రూ.32 కోట్లతో చేపడుతున్న జీ+8 భారీ భవన నిర్మాణపు పనులపై ఆయన ఇంజినీరింగ్, క్వాలిటీ కంట్రోల్ విభాగపు అధికారులతో తన కార్యాలయంలో సోమవారం ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ముందుగా జీ+8 భవన నిర్మాణపు పనులను పరిశీలించారు. ఆపై అధికారులకు తగిన సూచనలిస్తూ ఆయా భారీ భవన నిర్మాణానికి సంబంధించి ప్రతీ అంతస్తు శ్లాబు వేసే ముందు తప్పనిసరిగా థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోల్ వారితో తగిన పరీక్షలు చేయించాలన్నారు. మరోవైపు ఆయా నిర్మాణంలో ఆలస్యం జరక్కుండా ఉండేందుకు వీలుగా థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఆధ్వర్యంలో ఒకరిని సాంకేతిక పర్యవేక్షకుడిగా నియమించుకోవాలని మేయర్ కోరారు. ఆ వ్యక్తి ద్వారా నిత్యం సాంకేతిక అంశాలపై తనకు నివేదిక అందించేలా చూడాలని ఆదేశించారు. గుత్తేదార్ల సమన్వయంతో ఆయా భవన నిర్మాణపు పనులు వేగంగా పూర్తిచేయాలని తెలిపారు. నగరంలో జరిగే వివిధ అభివృద్ధి పనుల్లో క్వాలిటీ కంట్రోల్ తనిఖీ తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అధికారులు అంకయ్య, ఆదిశేషు,ఐజాక్ ప్రభాకర్, పాండురంగారావు పాల్గొన్నారు.



తరగతి గదిలో ఏర్పాటు చేసిన బిందె

కురిసింది వాన..
తరగతి గదుల్లోన..!

మల్లేల(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని మల్లేల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలు నాలుగున్నర దశాబ్దాల క్రితం నాటి పెంకుటిళ్లు కావటంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు పెంకుల లోపలి నుంచి కారుతున్న వర్షపు నీరు తరగతి గదుల్లో పడుతోంది. దీంతో ఉపాధ్యాయులు నీరు కారుతున్న ప్రదేశాల్లో బిందెలు, బక్కెట్లు, పళ్లాలు ఉంచాల్సి వస్తోంది. అవి నిండిన తరువాత నీటిని బయట పారబోస్తూ తిరిగి యథాస్థానంలో ఉంచుతున్నారు. తరగతి గదుల్లో వర్షపు నీటితో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మరోవైపు పైకప్పు నుంచి పెంకులు ఊడి కింద పడుతుండటంతో ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి ఇదేతంతు ఇక్కడ కొనసాగుతోంది.

నేటి నుంచి జిల్లా స్కూల్ గేమ్స్ క్రీడా జట్ల ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య (అండర్-19) ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుంచి పలు క్రీడాంశాల్లో జిల్లా జట్లను ఎంపిక చేస్తామని ఆ సమాఖ్య ఛైర్మన్ ఆనంద్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్ శేషుబాబు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో ఉదయం 9 గంటలకు బాక్సింగ్, తైక్వాండో, 30వ తేదీన ఉదయం 9 గంటలకు హాకీ, 31వ తేదీన ఉదయం 9 గంటలకు ఫుట్‌బాల్, హనుమాన్‌పేటలోని లైలా గంగరాజు రైఫిల్ షూటింగ్ రేంజ్‌లో 31న ఉదయం 9 గంటలకు రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్‌గా చదువుతూ, జనవరి 1వతేదీ, 1999 తర్వాత జన్మించిన క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు పదో తరగతి ఒరిజనల్ మార్కుల జాబితా, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రం, ఒక పాస్ పోర్టు సైజు ఫొటోతో పాటు విద్యార్హత ధ్రువీకరణ పత్రంతో హాజరవ్వాలని వారు సూచించారు.

బిల్లులు లేని రాగి తీగ స్వాధీనం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: సరైన బిల్లులు లేకుండా రాగి తీగను విక్రయిస్తున్న కైలాష్ మార్కెటింగ్ అనే సంస్థపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి బిల్లులు లేని రూ.8లక్షల విలువైన కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఒక సంస్థ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ప్రసాద్, ఎస్సై శ్రీనివాస్‌లు తమ సిబ్బందితో దాడులు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల కథనం ప్రకారం... విజయవాడలోని వన్‌టౌన్‌కు చెందిన కైలాస్‌కుమార్ జైన్, దినేష్‌కుమార్ జైన్, ప్రవీణ్‌కుమార్ జైన్‌లు కైలాస్ మార్కెటింగ్ పేరిట కాపర్ బైండింగ్ వైరు విక్రయిస్తున్నారు. వీరు హైదరాబాద్‌కు చెందిన శ్రీ ప్రధాన్ మెటల్ సంస్థకు డీలర్ వద్ద రాగితీగను కొనుగోలు చేసే వారు. అయితే కొద్దికాలంగా వీరు శ్రీ ప్రధాన్ మెటల్ కంపెనీ నుంచి కాపర్‌వైరు కొనుగోలు చేయకుండా దిల్లీ నుంచి కొనుగోలు చేసి వాటిని తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. దీనిపై శ్రీపధాన్ మెటల్ సంస్థ ప్రశ్నించినా సరైన సమాధానం రాకపోవటంతో సదరు కంపెనీ ప్రతినిధులు విజయవాడ పోలీస్ కమిషనర్‌ను కలసి ఫిర్యాదు చేశారు. గౌతం సవాంగ్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రూ.8లక్షల విలువైన 140 పెట్టెల రాగి తీగను స్వాధీనం చేసుకున్నారు. కైలాసకుమార్ జైన్, దినేష్‌కుమార్‌జైన్‌లను అదుపులోకి తీసుకుని వారిని విచారణ నిమిత్తం వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

మోడరన్ పెంటాథ్లాన్ పోటీలకు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి శరశ్చంద్రపాణి అంతర్జాతీయ మోడరన్ పెంటాథ్లాన్ పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు ఎం.సంజీవరెడ్డి సోమవారం తెలిపారు. ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు పుణెలో జరిగిన జాతీయ మోడరన్ పెంటాథ్లాన్, ట్రయాథ్లాన్ ఛాంపియన్‌షిప్‌లో ఆయన కనబరచిన ప్రతిభ ఆధారంగా వచ్చే నెల 20 నుంచి 24వ తేదీ వరకు స్పెయిన్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించాడన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పి.లక్ష్మణరావు, కన్వీనర్ పీఎల్ఎన్‌ప్రసాద్, కళాశాల డైరెక్టర్ ఎం.సాంబశివరావు, ప్రిన్సిపల్ కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారని ఆయన తెలిపారు.



జె.శరశ్చంద్రపాణిని అభినందిస్తున్న సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పి.లక్ష్మణరావు, తదితరులు

అనుమానంతో భార్య హత్య

పెనుగొలను (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెనుగొలను ఎస్సీవాడలో ఇనుపనూరు కమలకుమారిని (27) ఆమె భర్త లక్ష్మయ్య హతమార్చాడు. ఆదివారం రాత్రి జరిగిన సంఘటనపై ఎస్సై పి.శివరామకృష్ణ కేసు నమోదు చేశారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. విస్సన్నపేట మండలం పుట్రేలకు చెందిన కమలకుమారికి 12 ఏళ్ల క్రితం లక్ష్మయ్యతో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న లక్ష్మయ్య భార్యపై అనుమానంతో ఆదివారం రాత్రి రోకలి బండతో ఆమె తలపై మోది హతమార్చాడు. మృతురాలి తల్లి దుబ్బాకు నాగేంద్రం తన కుమార్తెను అల్లుడు అనుమానంతో హత్య చేశాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. తిరువూరు సీఐ సత్యనారాయణ సోమవారం ఉదయం పెనుగొలనులో సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



కమలకుమారి

దుకాణంలో చోరీ
5 కాసుల బంగారం ★ రూ. 1.45 లక్షల అపహరణ

న్యూస్‌టుడే, కలిదిండి: మండల కేంద్రం కలిదిండి శివారు ఇందిరా కాలనీలోలో ఓ దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... ఇందిరా కాలనీలో కిరాణా, కూల్ డ్రింక్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న దండే విజయకుమార్ రోజూ మాదిరిగానే రాత్రి 9.30 గంటల సమయంలో దుకాణం మూసివేసి, పక్కనే ఉన్న బర్రింకలగరువులోని ఇంటికి వెళ్లిపోయారు. సోమవారం తెల్లవారుజామున విజయకుమార్ భార్య నిర్మల దుకాణం తెరవడానికి వెళ్లేసరికి తలుపు తాళాలు తీసి, గొళ్లెం పెట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా లోపల వస్తువులన్నీ చెల్లాచెదురుగా ఉండటంతో భర్తకు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆయన దుకాణానికి వచ్చి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయిదు కాసుల బంగారు ఆభరణాలు, దుకాణంలో ఉన్న రూ. 15 వేలతోపాటు దాచుకున్న రూ. 1.30 లక్షలు చోరీకి గురయినట్లు బాధితుడు తెలిపారు. ఎస్సై గౌతమ్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విజయకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్టేషన్ రైటరు మల్లికార్జునరావు తెలిపారు. అనంతరం క్లూస్‌టీం సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించింది.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న స్టేషన్ రైటరు మల్లికార్జునరావు

ఈపోస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

చిన్నాపురం(గొడుగుపేట),న్యూస్‌టుడే: ఈపోస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని విజిలెన్స్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. వెంకటేశ్వరరావు అన్నారు. విజిలెన్స్ ఎస్పీ రవీంద్రబాబు ఆదేశాలతో చిన్నాపురం, ఎన్. గొల్లపాలెంలోని ఎరువుల దుకాణాలను సోమవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో రికార్డులు తనిఖీ చేయడంతోపాటు ఈపోస్ ద్వారా ఎరువుల విక్రయాల గురించి ఆరాతీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపోస్ యంత్రంలో లెక్కలకు, దుకాణంలో ఉన్న ఎరువులకు సరిపోవాలని ఏమాత్రం తేడా ఉన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల ఎదుట ధరలబోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా దుకాణాల యజమానులకు పలు సూచనలు చేయడంతోపాటు ఎరువుల విక్రయాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. విజిలెన్స్ తహసీల్దారు ఇందిరాదేవి, కానిస్టేబుల్ అన్సారీ, ఏఈవో రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

జగన్ స్వయంకృతమే నంద్యాలలో ఓటమికి కారణం: వర్ల

కృష్ణలంక, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా భారీ విజయానికి వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి స్వయంకృతాపరాధమే కారణంగా తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ వైకాపా ఘోర పరాజయం జగన్‌కు చావు దెబ్బగా అభివర్ణించారు. కాగా ఉప ఎన్నిక పరాజయానికి చంద్రబాబునాయుడు రూ.200 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా జగన్ వ్యాఖ్యానిస్తుండటం ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రిపట్ల అనుచితంగా వ్యాఖ్యానించడాన్ని నంద్యాల ప్రజలు ఈసడించుకున్నట్లు చెప్పారు. నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి పాలనపట్ల అచెంచల విశ్వాసంతో ప్రజలు సైకిల్ గుర్తుకు మూకుమ్మడిగా ఓట్లేసి చంద్రబాబుకు మద్దతు తెలిపారన్నారు. జగన్ తన ఓటు బ్యాంకుగా చెప్పుకుంటున్న కొన్ని వర్గాలు కూడా ఆయనను తిరస్కరించి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచారన్నారు. జగన్ అసభ్య, అసందర్భ వ్యాఖ్యలతో పాటు తోటి మహిళలే ఈసడించుకునే రీతిలో వ్యాఖ్యలు చేసిన రోజా తెదేపా గెలుపుకు పరోక్షంగా సాయపడిందన్నారు. ఏమాత్రం స్థిరత్వం లేని నాయకత్వంతో పార్టీని నడిపిస్తున్న జగన్ ఇప్పటికైనా తీరుమార్చుకోకుంటే ఇదే తరహా తీర్పు 2019లో పునరావృతమయ్యే అవకాశం ఉందన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబుపట్ల అవాకులు పేలితే బహిరంగంగా రాష్ట్రంలో మసలే వెసులుబాటును కూడా జగన్ కోల్పోతారని హెచ్చరించారు.



బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)


వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 88, రిటైల్ ధర - 103, చికెన్ విత్ స్కిన్ -144, చికెన్ స్కిన్‌లెస్ - 170 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 95, 103, 114 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.



తెలుగుతనం.. తీయదనం..



నేడు మాతృభాషా దినోత్సవం

దేశభాషలందు తెలుగులెస్సగా కృష్ణదేవరాయులు మెచ్చుకున్నా.. ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్‌గా ఘనతికెక్కినా.. అది తెలుగుకే సొంతం. పురాణాలు, ఇతిహాసాలు, మనోకావ్యాలు, ప్రబంధాలు, శతకాలు, సంకీర్తనలు, చాటువులు, వచనాలు వంటి ప్రాచీన సాహిత్య ప్రక్రియలు తెలుగు భాషలోని అక్షర రమ్యతను, రుచిరార్థ సూక్తినిధిత్వాన్ని, ప్రసన్న కవితార్థయుక్తిని ప్రపంచానికి చాటి చెప్పాయి. కోడికూతతో గొంతుకల్పి మేల్కొలిపే పాటలతో లోకాన్ని నిదుర లేపే జానపదులు చేసిన వాంగ్మయ విన్యాసాలు, తవ్వినకొద్దీ తెలుగుజాతి నిధి నిక్షేపాలు బయటపడుతూనే ఉన్నాయి. నేడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా భాషా పరిరక్షణకు పాటుపడుతున్న సంస్థలపై ప్రత్యేక కథనం.



కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెద్దిభట్ల సుబ్బరామయ్యను తిరువూరులో సన్మానిస్తున్న రచయితల సంఘం ప్రతినిధులు (దాచిన చిత్రం)

తిరువూరు, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే

వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవటం ఆనవాయితీగా వస్తోంది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ కాళోజి జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా నిర్వహిస్తోంది. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ తెలుగు విశ్వవిద్యాలయాన్ని, తెలుగు అకాడమీని కోల్పోయింది. నూతన రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయం స్థాపన, ఇంటర్ స్థాయిలోనే తప్పనిసరిగా ద్వితీయ భాషగా తెలుగునే చదవాలనే ఉత్తర్వులు సైతం అటకెక్కాయి. తెలుగుకు ప్రాచీన హోదా కల్పిస్తూ మద్రాసు హైకోర్టు తీర్పు ఇవ్వటం శుభపరిణామం.

దశాబ్దాలుగా కృషి

తెలుగు భాషా పరిరక్షణకు జిల్లాకు చెందిన రంగస్థల కళాకారులు, రచయితలు తమవంతు కృషి చేస్తున్నారు. తిరువూరుకు చెందిన కళాకారులు శ్రీఘంటసాల కల్చరల్ అసోసియేషన్‌గా ఏర్పడి తెలుగు మాధుర్యాన్ని, ఔన్నత్యాన్ని సాంఘిక, పౌరాణిక నాటకాల రూపంలో చాటిచెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో సైతం దాతల సహకారంతో పర్వదినాల సందర్భంగా నాటికలు, నాటకాలను ప్రదర్శిస్తూ తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. వెండితెర ప్రభావంతో రంగస్థల నాటకాలు కనుమరుగైపోతున్న నేపథ్యంలో ఇప్పటికీ తెలుగు భాషా ప్రేమికులు, కళాభిమానులు ఆదరిస్తుండటం మాతృభాష మాధుర్యాన్ని చాటిచెబుతోంది. జిల్లా అభ్యుదయ రచయితల సంఘం, తెలుగు భాషా పరిరక్షణ సంఘాలు తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నాయి. రామాయణ, మహాభారతం వంటి వాటిపై క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులకు తెలుగుపై ఆసక్తిని పెంపొందిస్తున్నాయి.

❖ జిల్లాలో జిల్లా రచయితల సంఘం, జిల్లా తెలుగు భాషోద్యమ సమాఖ్య, మచిలీపట్నం తెలుగు భాషోద్యమ సాంస్కృతిక సమాఖ్య, పలు ఇతర సంస్థలు తెలుగువ్యాప్తికి తమ వంతు కృషి చేస్తున్నాయి. మచిలీపట్నం తెలుగు భాషోద్యమ సాంస్కృతిక సమాఖ్య తనవంతుగా రేలారే రేలా జానపద కార్యక్రమాలు, నాజర్ బుర్రకథలు చెప్పించటం, గ్రంథ సమీక్షలు, పద్యరచన, తెలుగు చేతి రాతను మెరుగు పర్చుకోవటానికి కార్యశాలలు నిర్వహించింది. నిర్వహిస్తోంది. ఇటీవల హరికథా కళాకారుడు ఆదిభట్ల నారాయణదాసు ఆరాధనోత్సవాల్ని నిర్వహించింది. గతంలో జిల్లా రచయితల సంఘం తెలుగు భాషోద్యమ సమాఖ్యతో కలిసి భాషా సదస్సులను చేపట్టింది.

కవులు, కళాకారులను ప్రోత్సహించాలి

'తెలుగుదేలయన్న దేశంబు తెలుగేను నేను తెలుగువల్లభుండ'నని సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు ప్రకటించుకున్నారు. రాజరాజనరేంద్రుడు మొదలు రఘునాథ భూపాలుని వరకు ఎందరో రాజులు తెలుగు కవులు, కళాకారులను ప్రోత్సహించారు. సీపీ బ్రౌన్, మెకంజీ, కాడ్వెర్ వంటి పాశ్చాత్యులు సైతం తెలుగు మాధుర్యానికి మంత్రముగ్ధులయ్యారు. ఈ భాషను ప్రేమించి ఆదరించారు. విలువైన సేవలను అందించారు. ప్రస్తుత పాలకులు మాత్రం తమ బాధ్యతను విస్మరించారు. ఫలితంగా మృతభాషగా మారుతున్న తెలుగు పరిరక్షణ అటకెక్కింది. – పసుపులేటి వెంకయ్య, శ్రీఘంటసాల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు, తిరువూరు



కవితలు

తెలుగుభాష మధురం
అమ్మపాలరుచుల
కమ్మదనముగల్పి
ఆత్మనింపిన భాష ఆంధ్ర భాష
అమృతం కన్నా మిన్న మన
ఆంధ్రభాష
ఊయల తొట్టిలో అమ్మనేర్పిన
ఆంధ్రభాష
అత్తపెట్టిన ముద్దరా ఆంధ్రభాష
నడకనేర్పని పూర్వమే నీకు నేర్పి
అమ్మ, నాన్న అని నేర్పిన మన
భాష తెలుగు భాష

వాణి రంగారావు, రంగస్థల కళాకారుడు, తిరువూరు

పడని ముందడుగు...

తెలుగు భాషాభివృద్ధికి మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సాంస్కృతిక వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీకాంత్, డైరెక్టర్ విజయభాస్కర్, ఆర్కియాలజీ విభాగ డైరెక్టర్ రామకృష్ణతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, కేంద్ర సాహిత్య అకాడమీలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి ఓ నివేదిక సమర్పించింది. తెలుగుకు ఒక ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలని, అకాడమీలను పునరుద్ధరించాలని నివేదికలో సూచించింది. ఏడు అకాడమీలు సాహిత్య, సంగీత, నాట్య, లలితకళలు, నాటక, సైన్సు గ్రామీణాభివృద్ధి, చరిత్ర అకాడమీలు ప్రారంభిస్తున్నట్లు ఈ ఏడాది ఉగాది వేడుకల్లో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో తెలుగు పీఠాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రి జావడేకర్ అటువంటి ప్రతిపాదన తమకందలేదని ప్రకటించినా దానిపై వివరణ ఇప్పటి వరకు ఇవ్వలేదు. పీఠం ఏర్పాటయితే తెలుగు పరిశోధనకు కావల్సిన నిధులు విడుదలయ్యే అవకాశం ఉంది.

బీఏ ప్రత్యేక తెలుగుపై పెరుగుతున్న ఆసక్తి

డిగ్రీ బీఏలో ప్రత్యేక తెలుగు కోర్సును 2006లో ప్రవేశపెట్టారు. కృష్ణా జిల్లాలో తిరువూరు ప్రతిభ డిగ్రీ, మచిలీపట్నం జాతీయ, నోబుల్ కళాశాలలు, విజయవాడ ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలల్లో ప్రస్తుతం బీఏ ప్రత్యేక తెలుగు ప్రవేశాలకు అనుమతించారు. 40 మంది వరకు ప్రవేశాలకు అనుమతి ఉంది. సాధారణ కోర్సుల్లోని మిగిలిన వాటితో పోలిస్తే ఇటీవల కాలంలో బీఏ ప్రత్యేక తెలుగు పట్ల విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ప్రధానంగా బీఏ తెలుగు విద్యార్హతతో బీఈడీ, ఎంఈడీ పూర్తిచేస్తే తెలుగు పండిట్‌లుగా ఉపాధ్యాయ, అధ్యాపకుల పోస్టులు సాధించటానికి అవకాశాలు మెరుగ్గా ఉండటమే విద్యార్థులు మక్కువ చూపటానికి కారణంగా కన్పిస్తోంది. మరోవైపు బీఏలో ప్రత్యేక తెలుగు చేసిన వారికి ప్రైవేట్ విద్యాసంస్థల్లో సైతం ఉద్యోగావకాశాలు సాధించటానికి వీలుంది. ఫలితంగా ఏటా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీంతో బీఏ ప్రత్యేక తెలుగు కోర్సుకు అనుమతి తీసుకునేందుకు మరికొన్ని కళాశాలలు సన్నాహాలు చేస్తున్నాయి.



తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

తెలుగును ఇలా కాపాడుకుందాం..

- ❖ కుటుంబం నుంచే తెలుగు భాష అమలు కావాలి
- ❖ తెలుగు రచయితలను ప్రోత్సహించాలి. వారు రాసిన పుస్తకాలను ముద్రించి సమాజానికి అందించాలి.
- ❖ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో తెలుగులోనే మాట్లాడాలనే నిబంధనలు రావాలి.
- ❖ తెలుగు ఔన్నత్యాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి❖ విద్యార్థి దశ నుంచే మాతృభాష పట్ల మమకారం పెంచాలి
- ❖ తెలుగు కావ్యాలలోని సామాజిక గతాన్ని సమాజానికి చాటి చెప్పాలి.
- ❖ పరభాషను గౌరవించు, మాతృభాషను ప్రపంచానికి చాటిచెప్పు అన్న నినాదాన్ని ఇంటింటికి ప్రచారం చేయాలి
- ❖ జిల్లా స్థాయి నుంచి మండల, గ్రామాల్లో తెలుగు గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి
- ❖ జానపదాలు, జానపద కళాకారులు, రంగస్థల కళాకారులపై విస్తృత ప్రచారం చేయాలి.
- ❖ అధికార భాషా చట్టం ప్రకారం ఉత్తర, ప్రత్యుత్తరాలను తెలుగులోనే చేయాలి
- ❖ తెలుగు సాహిత్య అకాడమీని పునరుద్ధరించాలి.
- ❖ తెలుగు మాధ్యమంలో చదివిన వారికి కర్ణాటక తరహాలో ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి.
- ❖ రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో తెలుగును నిర్బంధం చేయాలి.
- ❖ అధికార భాషా సంఘానికి అధికారాలు ఉండాలి. జిల్లాకు ఒక పర్యవేక్షకుడిని ఏర్పాటు చేయాలి.
- ❖ ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టాలు, గెజిట్లు తెలుగులో ప్రచురించాలి. తెలుగు మాధ్యమంలో చదివినవారికి గ్రామీణ ప్రాంతాల వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం, రాయితీ ఇవ్వాలి.
- ❖ ప్రభుత్వేతర కార్యాలయాల్లో నామ ఫలకాలు తెలుగులో ఉండాలి. కంప్యూటర్లలో తెలుగు సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించాలి.


ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది

ఆంగ్ల వ్యామోహంలో ఉన్న మనం ఏం కోల్పోతున్నాం అనే విషయాన్ని ప్రజలకు కళ్లకు కట్టినట్లు విపులీకరించి జాగృతి పర్చాల్సిన తక్షణం అవసరం నేడు విజ్ఞులందరిపైనా ఉంది. ప్రతి తెలుగు వాడు తన వంతు కర్తవ్యంగా భాషా పరిరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తుతరాలకు దీని మాధుర్యాన్ని అందించటం కోసం ప్రతినభూనాల్సిన సమయం ఆసన్నమైంది. – రేపాక రఘునందన్, తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి



తెలుగు ఆచార్య పోస్టులు ఏవీ?

కృష్ణా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఎంతో కృషి చేశాం. వర్సిటీలో తెలుగుశాఖ ఏర్పాటుకు ఆందోళనలు చేసి సాధించాం. తీరా ఇప్పుడు ఆచార్య ఉద్యోగాల భర్తీలో తెలుగు రెగ్యులర్ పోస్టులకు స్థానం లేక పోవటం దారుణం. తెలుగు ఎంఏ కోర్సును విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయటంలోనూ వెనుకబడి ఉన్నాం. తెలుగు గడ్డమీదే ఇంత ఘోరం జరుగుతోంది. ఇకనైనా ఉవ్వెత్తున ఉద్యమించాలి. సాధించుకోవాలి. – గుత్తికొండ సుబ్బారావు, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, బందరు



ప్రకటించిన హామీల్ని అమలుచేయాలి

తెలుగు భాషాభ్యున్నతికి ముఖ్యమంత్రి ప్రకటించిన అంశాలను అమలయ్యేలా చూడాలి. ఈ విషయాల్లో సమన్వయంతో పనిచేయాల్సి ఉంది. మూడేళ్లు గడిచిపోతున్నాయి. కొత్త రాష్ట్రంలో భాషకు సముచిత స్థానం దక్కుతుందని ఆశపడ్డాం. ఇచ్చిన అమలు తక్షణమే అమలు జరిపినా కొంత వరకు మేలు జరుగుతుంది. – జీవీ పూర్ణచంద్, కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, విజయవాడ





బీసీలు.. పల్లె సేవలు

కంభంపాడుకు చెందిన రాజు.. రోజువారీ కూలి పనులు మానుకొని డబ్బు కోసం బ్యాంకుకు వెళ్లి క్యూలైన్లో నిల్చొని నగదు తీసుకోవాలంటే చాలా సమయం వెచ్చించాల్సి వస్తోంది. రోజు పనికి వెళ్తే రూ.500 వస్తాయి. ఇది వదులుకొని క్యూలైన్లో నిల్చోలేని పరిస్థితి... ఇంట్లో అత్యవసరంగా డబ్బులు అవసరమయ్యాయి. అసలే పల్లెటూరు. ఈ సమయంలో ఓ మిత్రుని ద్వారా బ్యాంకింగ్ కరస్పాండెంట్(బీసీ)ల వద్ద నగదు తీసుకోవచ్చనే విషయం తెలిసింది. వెంటనే బీసీ వద్దకు వెళ్లి తన ఖాతాలో ఉన్న రూ.2వేల నగదును తీసుకున్నాడు.

మరో గ్రామానికి చెందిన రామయ్య తనకు వచ్చిన రూ. వెయ్యి పింఛను డబ్బులో ఖర్చులు పోనూ నెల చివర రూ.50 పొదుపు ఖాతాలో జమచేయాలనుకున్నాడు. బ్యాంకు వద్దకు వెళ్లి జమచేయాలంటే వ్యయప్రయాసలతో కూడిన పని. బీసీల సేవల గురించి తెలుసుకొని వేలిముద్ర సాయంతో తన ఖాతాలో రూ.50 జమచేశాడు. రసీదు తీసుకొని తర్వాత తన మనవడితో లావాదేవీ వివరాలు సరిచూసుకున్నాడు. ఇదీ పల్లెల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక ప్రక్రియ.

ఎ.కొండూరు,న్యూస్‌టుడే

పట్టణాలు, పెద్ద గ్రామాలకు పరిమితమైన బ్యాంకుల సేవలు మారుమూల గ్రామాలకు సాధ్యపడదు. బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకోవాలంటే కష్టమే. బ్యాంకుల్లో రద్దీ బాగా ఉన్న సమయంలో వ్యవసాయ పనులు మానుకొని కూలీనాలీ చేసుకునేవారు రోజుల తరబడి లైన్‌లో నిల్చోవడం అంటే తలకుమించిన భారమే. ఇలాంటి ఇబ్బందులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా ప్రభుత్వం బ్యాంకింగ్ కరస్పాండెంట్(బీసీ)ల ద్వారా బ్యాంకుల సేవలను పల్లెల్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈప్రక్రియ ఎప్పుడో ప్రారంభమైనా వీరిద్వారా సెలవురోజైనా బ్యాంకు లావాదేవీలను సులువుగా నిర్వహించుకోవడానికి వీలుపడుతోంది.



లావాదేవీలు సులువు

బీసీల వద్ద నగదును ఎంతైనా జమ చేయవచ్చు. పది రూపాయలు బ్యాంకుల్లో జమచేసుకోవాలంటే ఎవరైనా ఏమైనా అనుకుంటారనే భావనతో జమచేయరు. అదే గ్రామంలోని బీసీల వద్ద రూ. 10నుంచి ఎంత నగదైనా పొదుపు ఖాతాల్లో జమచేసుకోవచ్చు. ఖాతాలో రూ. 100 నుంచి అవసరాన్ని బట్టి ఎంతయినా తీసుకునే వీలుంది. బీసీ, సీఎస్పీల వద్ద నిర్వహించే లావాదేవీలకు ఎలాంటి వోచరు అవసరం లేదు. బ్యాంకు ఖాతాకు సదరు వ్యక్తి ఆధారు సంఖ్య అనుసంధానం చేసి ఉంటే చాలు. వారి వద్ద ఉన్న యంత్రం సాయంతో ఖాతాదారుని వేలిముద్ర తీసుకుంటారు. ఆధారు కార్డు నమోదు సమయంలో వేసిన వేలిముద్రతో సరిపోలగానే లావాదేవీలు చేయవచ్చనే సందేశం వస్తుంది. అప్పుడు నగదు తీయడం, జమచేసుకోవడానికి అవకాశం ఉంటుంది. నగదు డ్రా చేసుకుంటే బీసీ, సీఎస్పీలు తమ వద్ద ఉన్న నిల్వ నగదు నుంచి డబ్బులను ఖాతాదారులకు ఇస్తారు. వెంటనే తీసుకున్న నగదుకు సరిపడా రసీదు యంత్రం నుంచి వస్తుంది. ఎంత ఉపసంహరించుకున్నారు, నిల్వ ఉన్న నగదు వివరాలు చీటీలో కన్పిస్తాయి. ఈ వివరాలన్నీ ఖాతాదారుని బ్యాంకుల్లో సైతం నమోదవుతాయి.

సౌకర్యంగా ఉంటోంది

బ్యాంకింగ్ కరస్పాండెంట్‌ల సేవలను మరింతగా విస్తరించాలి. అత్యవసరమైన సమయంలో బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లు, కిరాణా దుకాణాల్లో ఏర్పాటుచేసిన స్వైపింగ్ యంత్రాల ద్వారా చక్కగా నగదు తీసుకొని అవసరాలు తీర్చుకుంటున్నాం. బ్యాంకులకు వెళ్లి తమ పొదుపు ఖాతాల్లో నగదు తెచ్చుకోలేని వృద్ధులకు, రోజువారీ పనులు చేసుకునేవారికి చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. ప్రతీ పల్లెకు ఒక బ్యాంకింగ్ కరస్పాండెంట్‌ను నియమిస్తే వీరు ఏటీఎంలా ఉపయోగపడతారు. – బి.నాగేశ్వరరావు, జీళ్లకుంట



బీసీల సేవలు పల్లెలకు ఉపయోగం

బ్యాంకింగ్ కరస్పాండెంట్ సేవలు పల్లెల్లోని ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. వీరు అన్నివేళల్లో అందుబాటులో ఉంటారు. సాయంత్రం వేళల్లో సైతం బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించుకోవచ్చు. కేవలం వేలిముద్రల సాయంతోనే అన్ని పనులు చక్కబెట్టుకోవచ్చు. ముఖ్యంగా రోజువారీ కూలి పనులకు వెళ్తూ అవసరాల నిమిత్తం బ్యాంకుల వద్దకు వెళ్లి నగదు తెచ్చుకోలేని వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. – డి.రాముడు, గొల్లమందల






ఎన్ని ట్రాఫిక్ నిబంధనలు పెట్టినా.. ఎంతగా అవగాహన కల్పించినా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.. కొంతమంది వాహనదారులు. నిబంధనలకు విరుద్ధంగా వాహనంపై వెళ్తూ సెల్‌ఫోన్ మాట్లాడుతున్నారు. సెల్ మాటల ధ్యాసలో పడి ప్రమాదాలకు కారణమవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఇటువంటి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. – చిత్రాలు, ఈనాడు, మచిలీపట్నం

చెంతకు.. సంస్కరణ ఫలితం

వ్యవసాయం చేసే రైతన్న పెట్టుబడి కోసం బ్యాంకుల చుట్టూ తిరగాలి. అవి అడిగిన పత్రాలన్నీ లేకుంటే అధిక వడ్డీకి ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సిందే. ప్రభుత్వం అందజేసే రాయితీలూ అధికారులు పెట్టే కొర్రీల కారణంగా సకాలంలో చేతికందే పరిస్థితి లేదు. ఈ దుస్థితిని మార్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాల నిస్తున్నాయి.

విస్సన్నపేట, న్యూస్‌టుడే

రైతులు తమ భూమిపై హక్కు తమకే ఉందని తెలిపేందుకు చూపే పత్రాల విషయంలో గతంలో పలు అవస్థలు ఎదుర్కొన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, భూమి హక్కుపత్రం(టైటిల్‌డీడ్) సంబంధిత రైతు పేరుతో ఉంటే మినహా ఆ భూమికి యజమాని సంబంధిత రైతే అనే ధ్రువీకరణ లేదు. ఈ పత్రాలు పొందేందుకు రెవెన్యూ శాఖ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం దక్కక ఆవేదనకు గురయ్యేవారు. ఈ నేపథ్యంలో రైతులకు సంబంధించిన భూమి పట్టాదారు పాస్ పుస్తకం, భూమి హక్కుపత్రం కలిసి ఒకే పుస్తకంగా మార్చి ఈ-పాస్ పుస్తకం పేరుతో ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ నుంచి ఈ-పాస్ పుస్తకం ఉన్న రైతులకు ఈ ఒక్క ఆధారంతోనే రుణాలు అందజేయాలంటూ ఆర్బీఐ అధికారుల నుంచి ఆదేశాలు అందాయి. వీటితోపాటు ఈ-పాస్ పుస్తకం పొందేందుకు తమ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే ప్రక్రియలో సైతం గతంలో రైతులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయగా, నేడు మీఇంటికి మీభూమి పేరుతో ప్రభుత్వమే గ్రామాల్లో సదస్సులు పెట్టి, అర్జీలు స్వీకరిస్తోంది. రైతుల ఇంటికే గ్రామ రెవెన్యూ అధికారులు వెళ్లి, వారి భూములను ఆన్‌లైన్‌లో నమోదయ్యేలా చొరవ తీసుకుని, వారికి ఈ-పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు, ఆ భూములను తమ పేరుతో నమోదు చేయాలంటూ రెవెన్యూ కార్యాలయానికి వెళ్లే తీరుకు భిన్నంగా సంబంధిత భూములను కొనుగోలు చేసిన రైతు పేరుతో ఆన్‌లైన్ చేసే బాధ్యత రిజిస్ట్రార్ కార్యాలయాలకు అప్పగించింది.



రైతులు సాగు చేస్తున్న వరి పంట, ప్రభుత్వం అందజేస్తున్న ఈపాస్ పుస్తకాలు

పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వ పరిహారం పొందేందుకు గతంలో నానా అగచాట్లు పడేవారు. స్థానిక రాజకీయ నేతల జోక్యం, దళారుల ప్రమేయం ఉంటే మినహా పరిహారం అందటంలేదంటూ తమ గోడు కనిపించినవారికల్లా వెళ్లబోసుకునేవారు. ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో ప్రకృతి వైపరీత్యాల

రైతు ఖాతాకు నేరుగా పరిహారం

కారణంగా పంట నష్టపోయిన రైతు ఇంటి వద్ద ఉండగానే నేరుగా ఆయన బ్యాంకు ఖాతాకు పరిహారం మొత్తం జమ చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు రైతు సాగు చేసే భూమిలో తొలి రోజుల్లోనే ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారనే విషయాన్ని అంతర్జాలం ద్వారా జియోట్యాగింగ్ ప్రక్రియతో వ్యవసాయ శాఖ నమోదు చేస్తోంది. పంట నష్టానికి గురైన వెంటనే సంబంధిత రైతు ఏ పంటను ఎంత విస్తీర్ణంలో ఏ ప్రాంతంలో సాగు చేశారన్న సమాచారం అంతర్జాలం ద్వారా ప్రభుత్వానికి చేరుతుంది. దీంతో పరిహారాన్ని సంబంధిత రైతు ఖాతాకు సర్కారు జమ చేస్తుంది. సాగు చేసే సమయంలో ఈ భూమిలో పోషక విలువలు పెంచే దిశగా గతంలో రాయితీపై సగం ధరకు అందజేసే సూక్ష్మపోషకాలను సంస్కరణల నేపథ్యంలో ప్రస్తుతం ఉచితంగా అందజేస్తున్నారు.

Junior Inter

STUDY PLAN

Physics

ప్రతిభ

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_V.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}$ $Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}$ $J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant
$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle (θ) = $\frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)
$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. ($10 \times 2 = 20$ marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. ($6 \times 4 = 24$ marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. ($8 \times 2 = 16$ marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

ప్రతిభ

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

English plays a decisive role in..



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/ her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).

(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).

(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).

(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare

Send your feedback to
pratibhadesk@eenadu.net

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేది: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

కళాకారుల సంక్షేమంతో సమాజం సుభిక్షం

గొడుగుపేట,న్యూస్‌టుడే: కళాకారులసంక్షేమంతోనే సమాజం సుభిక్షంగా ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకపాత్రాభినయ పోటీలు సోమవారం కూడా జరిగాయి. ఈ కార్యక్రమంలో సాహితీబంధు చలమలశెట్టి కోటేశ్వరరావుతో పాటు బండి వెంకటనాగలక్ష్మి, బి. పుల్లారావు తదితరులు ప్రసంగించారు. నాటకరంగం నుంచే ఎంతోమంది కళాకారులు సినీరంగంలో చరిత్ర సృష్టించారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా శాంతకుమారి, కొట్టి రామారావు, వేముల సూరిబాబులను ఘనంగా సత్కరించారు. పలువురు కళాకారులు ఏకపాత్రాభినయం చేసి ఆకట్టుకున్నారు.


మాట్లాడుతున్న చలమలశెట్టి కోటేశ్వరరావు

తెదేపా సంబరాలు


తెదేపా నేత జగన్నాథరావుకు లడ్డూ తినిపిస్తున్న ఛైర్మన్ బాబాప్రసాద్

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: నంద్యాలలో తెదేపా అభ్యర్థి విజయాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలో తెదేపా శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. బస్టాండు సెంటరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, బూరగడ్డ రమేష్‌నాయుడు, మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ తదితరులు మాట్లాడుతూ నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారంటూ ప్రశంసించారు. పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపిచంద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ విశ్వనాధం, అధికార పక్ష కౌన్సిలర్లు పేర్కొన్నారు.. పలువురు కార్యకర్తలు, పార్టీ నాయకులు విజయానందంలో పాలు పంచుకున్నారు.

అపూర్వ విజయం : నంద్యాల్లో ప్రజలు తెదేపాకు అపూర్వ విజయం చేకూర్చారంటూ తెదేపా మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సులేమాన్ అన్నారు. ఎన్నికల ప్రచారం పాల్గొన్నపుడే ప్రజలు తెదేపా వైపు మొగ్గుచూపుతున్నట్లు అర్థమైందన్నారు. ముస్లిం మైనార్టీలను మభ్య పెట్టేందుకు జగన్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయన్నారు.

గణనాథా.. ప్రణమామ్యహం

108 కలశాలతో వైభవంగా ఊరేగింపు

డూండీ గణపతికి లక్ష బిల్వార్చన


వినాయక విగ్రహం వద్ద 108 కలశాలతో భక్తులు


జలాభిషేకం

సత్యనారాయణపురం(విజయవాడ), న్యూస్‌టుడే: విజయవాడ జింఖానా మైదానంలో డూండీ గణేశ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం కలశాల పూజ వైభవంగా జరిగింది. 108 కలశాలతో మహిళలు గాంధీనగర్ మోహన్ మెడికల్ స్టోర్ నుంచి జింఖానా మైదానం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం లక్షబిల్వార్చన పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు ఉమా భార్య సుజాత, పేర్ల సుజాత, లక్ష్మీకుమారి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు..

గణపతి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పలువురు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతులను అలరించాయి. నాట్యాచార్యులు చింతా వెంకట శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. అన్నమయ్య కీర్తన జగడపుచనువుల జాతర కీర్తనకు విద్యార్థుల నృత్యం, వెన్నెలదత్తు ప్రదర్శించిన రింగ్ నృత్యం, కామేశ్వరి బృందం ఆలపించిన అన్నమయ్య పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని పెదబ్రహ్మాం, ముక్తేశ్వరరావు, చిట్టిబాబు నిర్వహించారు.

ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జోనల్ కమిటీ ఎన్నిక


సమావేశంలో పాల్గొన్న నాయకులు

బస్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ పున్నమి ఘాట్‌లో సోమవారం ఏపీ ఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఎం. అబ్రహం తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఈ శాస్త్రి, అదనపు కార్యదర్శి ఎ. థామస్ హాజరయ్యారు. అబ్రహం మాట్లాడుతూ పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి వచ్చిన సభ్యుల ఆమోదం మేరకు జోనల్ అధ్యక్షుడిగా ఎస్. శ్యామ్, కార్యదర్శిగా జి. ఎన్. భూషణం, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా వి. శ్రీనివాసరావు, కోశాధికారిగా డి. ఎన్.వి. మల్లేశ్వరరావునాయక్, మరో 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు తమ జోన్‌లో ఉన్న సమస్యలను రాష్ట్ర కమిటీ ముందు ఉంచితే విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరిస్తామని తెలిపారు. కేఈ శాస్త్రి మాట్లాడుతూ ఈ సంఘానికి ఆర్టీసీ గుర్తింపు ఉందని, ప్రతి సమస్యను గుర్తింపు సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రావు, కార్యదర్శి జె.ఎస్. కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి సైమల్, నరసరావుపేట గుంటూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై ఆశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యురాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.


మినుము ఆకుపై లద్దెపురుగు


కాయపై మరుకా మచ్చల పురుగు

నివారణకు..

- ★ గుడ్ల సముదాయాలను ఏరివేయాలి.
- ★ జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి.
- ★ ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.
- ★ ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.
- ★ పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిపైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, అర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ అక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారిండం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలం పైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, హాలహర్వి

వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో సాగును లాభసాటిగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు తగిన విధంగా అన్నదాతలకు అండగా ఉంటూ వారిని ఆదుకునేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది. అయితే వాటి పట్ల రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చేలా చేస్తోంది. ముఖ్యంగా యాంత్రీకరణ విషయంలో సబ్సిడీతో కూడిన వివిధ పథకాల పట్ల సాధారణ రైతుల్లో కనీస అవగాహన లేని పరిస్థితులు కొనసాగుతున్నాయి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట (మచిలీపట్నం)



చెబితే.. పంట బంగారమే

జిల్లాలో 5.50 లక్షల మంది రైతులు ఉండగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేవారు వేళ్లమీద లెక్కించే శాతం మాత్రమే ఉన్నారంటే సంక్షేమ ఫలితాలు ఏమేరకు చేరువ అవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల అవగాహన ఏర్పరుచుకుని వాటిని సద్వినియోగం చేసుకుంటే ఉత్పాదక వ్యయాన్ని తగ్గించుకోవడంతోపాటు మంచి దిగుబడులు సాధించుకునే అవకాశాలున్నాయి. ఆ దిశగా రైతులను సమాయత్తం చేయాల్సిన బాధ్యత వ్యవసాయశాఖపైనా ఉంది. రైతులు కూడా పథకాలపట్ల అవగాహన పెంచుకుని వినియోగించుకుంటే అందరికీ ఉపయుక్తంగా ఉంటుంది.

- అందుబాటులో అనేక పథకాలు
- అవగాహన కల్పిస్తే సత్ఫలితాలే

భూసార పరీక్షలు

రైతులు సాధారణంగా తమ పొలాల్లో అవసరానికి మించి ఎరువులు వినియోగిస్తుంటారు. ఇలా విచ్చలవిడిగా ఎరువులు వినియోగించడం ద్వారా పంట దిగుబడులు మాట ఎలా ఉన్నా క్రమేపీ కొంత కాలానికి భూమి సారాన్ని కోల్పోయి సాగుకు పనికి రాకుండా పోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా భూసార పరీక్షలు నిర్వహించి భూమికి అవసరమైన ఎరువులు తగు మోతాదులో వినియోగించేలా చర్యలు చేపట్టింది. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లోని పొలాల మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్షాకేంద్రాల్లో విశ్లేషించి ఫలితాలను ఆరోగ్యకార్డుల రూపంలో రైతులు అందించే కార్యక్రమం చేపట్టింది. గత మూడేళ్లుగా జిల్లా వ్యాప్తంగా 1.42 లక్షలకు పైగా మట్టినమూనాలు సేకరించి 5.48లక్షల కార్డులు పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లోని రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించాలంటే ఆయా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చు.



రైతులకు భూసార పరీక్షల కార్డుల పంపిణీ

పచ్చిరొట్ట ఎరువుల పంపిణీ

పొలాల్లో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి పచ్చిరొట్ట ఎరువుల వినియోగం పెంచేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే రైతుల్లో కూడా అవగాహన పెరిగి వీటి వినియోగానికి ముందుకు వస్తున్నారు. 2016-17 సంవత్సరానికి జిల్లాకు 18,076 క్వింటాళ్ల విత్తనాలు కేటాయించగా 13,103 క్వింటాళ్లను మాత్రమే వ్యవసాయశాఖ అధికారులు పంపిణీ చేయగలిగారు. ఈ ఏడాదికి 14,661 క్వింటాళ్లు కేటాయించగా మొత్తం పంపిణీ చేసి నూరుశాతం లక్ష్యం సాధించారు.

నూరుశాతం రాయితీతో సూక్ష్మపోషకాలు

జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన భూసార పరీక్షల ద్వారా పలు ప్రాంతాల్లో జింకు, బోరాన్ తదితర లోపాలు ఉన్నట్లు వెల్లడైంది. దీనికి ప్రభుత్వం ఆయా ప్రాంతాల రైతులకు రాయితీతో సూక్ష్మపోషకాలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టింది. గతేడాది 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తే రైతులు అంతగా ఆసక్తి చూపలేదన్న కారణంతో పొలాల్లో ఉన్న సమస్యను పరిష్కరించకపోతే ముున్ముందు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఈ ఏడాది ఉచితంగా సూక్ష్మపోషకాలు పంపిణీ చేశారు. గతేడాది జింక్‌సల్ఫేట్ 450 మెట్రిక్‌టన్నులు, జిప్సమ్ 2వేల మెట్రిక్‌టన్నులు, బోరాన్ 20 మెట్రిక్ టన్నులు కేటాయించినా నూరుశాతం పంపిణీ చేయలేకపోయారు. ఈ ఏడాది జింక్‌సల్ఫేట్ 480 మెట్రిక్‌టన్నులు పంపిణీ లక్ష్యం కాగా దాన్ని మించి 610.28 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశారు.

గ్రామీణ విత్తనోత్పత్తి పథకం

రైతులు విత్తనాలకోసం బయటమార్కెట్‌లను ఆశ్రయించకుండా వారే విత్తనాలను ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రవేశపెట్టిన పథకం గ్రామీణ విత్తనోత్పత్తి పథకం. ఇందులో జిల్లాలోని ఆయా మండలాల్లో కొన్ని గ్రామాలను ఎంచుకుని వరి, మినుము, పెసర తదితర రకాల ఫౌండేషన్ విత్తనాలను అందిస్తారు. ఆవిత్తనాలతో నాటిన పంటను రైతులతోపాటు వ్యవసాయ అధికారులు కూడా పర్యవేక్షిస్తూ సలహాలు, సూచనలు, విత్తన తయారీలో పాటించాల్సిన మెలకువలను వివరిస్తారు. అలా ఉత్పత్తిచేసిన విత్తనాలను రైతులు మార్కెట్ చేసుకునే సదుపాయం కూడా ఉంది. ఇంత మంచి పథకం ఉందన్న విషయం చాలామంది రైతులకు తెలియదు.



చంద్రన్న రైతు క్షేత్రాలు

అధికారుల పర్యవేక్షణలో ఎరువులు, పురుగుమందులు వినియోగించి అతితక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు ప్రవేశపెట్టిన కార్యక్రమం చంద్రన్న రైతుక్షేత్రాలు. ఈ పథకంలో యూనిట్‌కు పదిహెక్టార్ల చొప్పున ఎంపిక చేసి ఆపంటలను వ్యవసాయసాయశాఖ ఏడిఏ, మండల వ్యవసాయశాఖాధికారి, విస్తరణ అధికారి, బహుళ ప్రయోజన విస్తరణాధికారి కలిపి పర్యవేక్షణ చేస్తారు. చంద్రన్న రైతుక్షేత్రాలకు ఎంపిక చేసిన పొలాల్లో అధికారులు సిఫార్సుమేరకే ఎరువులు, పురుగుమందులు వినియోగించాల్సి ఉంటుంది. ఈపథకంలో భాగంగా హెక్టారుకు రూ.5వేల రాయితీతో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందిస్తారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకం



అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను అన్నదాతలకు చేరువచేసేందుకు ప్రభుత్వం యాంత్రీకరణ పథకం కింద రాయితీపై యంత్రపరికరాలు అందిస్తుంది. దీనిలో భాగంగా ఆయా పథకాల ద్వారా గతేడాది రూ.177కోట్లు కేటాయించగా రూ.162కోట్లు విలువైన యంత్రపరికరాలను పంపిణీ చేశారు. ఈ ఏడాది రూ.184కోట్లు కేటాయించగా ప్రస్తుతం యంత్రపరికరాల పంపిణీకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరుగుతుంది. గతేడాది 387 ఇంజన్లను జిల్లాలోని ఆయా ప్రాంతాల రైతులకు పంపిణీ చేశారు. ఈ ఏడాది 272 పంపిణీ చేయడానికి అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే దరఖాస్తులు స్వీకరించి ఇంజన్లు పంపిణీ చేస్తారు. ఒక్కో దానికి రూ.10వేలు రాయితీ వస్తుంది. దీంతోపాటు స్ప్రేయర్లు కూడా ఇస్తారు. దీనికి ప్రభుత్వం రూ.3వేల రాయితీ ఇస్తుంది.

ప్రధానమంత్రి ఫసల్‌బీమా



అన్నదాతలు నాట్లసమయం దగ్గరనుంచి పంట చేతికొచ్చేవరకు ప్రకృతివిపత్తులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, చీడపీడలు తదితరాల కారణంగా పంటనష్టపోతుంటారు. ఇలాంటి సమయంలో అన్నదాతలను ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన బీమాపథకంలో పలుమార్పులు చేసి కేంద్రప్రభుత్వం ఫసల్‌బీమాయోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. 2016 ఖరీఫ్ నుంచి ఈ పథకం అమలవుతుంది. తక్కువ ప్రీమియంతో బీమా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఖరీఫ్‌లో 2శాతం, రబీలో 1.5శాతం ప్రీమియం చెల్లించి బీమా పొందవచ్చు. వాణిజ్యపంటలకు అయితే 5శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకుంటే రైతులు తప్పకుండా లాభాల బాటలో పయనించవచ్చు.

ఆటల పోటీలు నిర్వహించాలి

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి పలు సాస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ స్పోర్ట్స్ కమిటీ ఛైర్‌పర్సన్ జాస్తి సాంబశివరావు అన్నారు. నగరంలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో సోమవారం ఈ కమిటీ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన అధికారులకు తగిన సూచనలు చేస్తూ బాలల దినోత్సం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు నగరపాలక సంస్థ పాఠశాలల బాలలకు పలు ఆటల్లో పోటీలు నిర్వహించాలని తెలిపారు. ప్రధానంగా వాలీబాల్, యోగా, త్రోబాల్, టెన్నికాయిట్, కబడ్డీ, అథ్లెటిక్స్, లాంగ్‌జంప్, షార్టుపుట్, వ్యాసరచన, చిత్రలేఖనం, వ్యక్తిత్వం, బృంద నృత్యాలు పోటీలు నిర్వహించాలని సూచించారు. మరోవైపు 1,2,3 తరగతుల విద్యార్థులకు కప్పగంతులు, లెమన్‌స్పూన్, నీడిల్, త్రెడ్ వంటి పలురకాల ఆటలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో అధికారులు దుర్గాప్రసాద్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


సాంకేతిక పరిజ్ఞానంతో రోగ నిర్ధరణ

గన్నవరం, న్యూస్‌టుడే : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సకాలంలో పశు వ్యాధులను నిర్ధరణ చేయవచ్చు. దీనివల్ల రైతులకు కలిగే నష్టాన్ని తగ్గించవచ్చని శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడు డాక్టర్ ఎస్. జగదీశ్వరరావు అన్నారు. పాడి పశువులు-పెంపుడు జంతువుల్లో వ్యాధి నిర్ధరణ, పరీక్షలు అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులను సోమవారం ఆయన గన్నవరం ఎన్టీఆర్ పశువైద్య కళాశాల పశు చికిత్స సముదాయ భవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆధునిక విధానంతో రోగ నిర్ధారణ పరీక్షలు విశ్వవిద్యాలయంలో జరుగుతున్నాయని అన్నారు. ఆ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పశు వైద్యులకు తెలియజేయటానికి నిర్ణయించినట్లు చెప్పారు. నూతనంగా వచ్చిన శాస్త్రీయ ఆధునిక రోగ నిర్ధారణ పరీక్షలను పల్లెవరకు తీసుకురావటం కోసం అన్ని జిల్లాల్లో వైద్యులకు శిక్షణకు పిలిచినట్లు చెప్పారు. రాష్ట్రంలోని మూడు పశువైద్య కళాశాలల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ పశువైద్య సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సంయుక్త సంచాలకులు డాక్టర్ సూర్యకుమార్ మాట్లాడుతూ. . తమ సమస్యను తెలియజేసే జ్ఞానాన్ని మనుషులకు దేవుడు కల్పించాడని, కానీ పశువులకు ఇవ్వలేదన్నారు. వాటి శరీర అంతర్భాగంలో ఏర్పడిన రుగ్మతలను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, విభాగాధిపతి డాక్టర్ కావూరి సధాశివరావు, నిర్వాహకులు డాక్టర్ వి.వైకుంఠరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!

జీవితానికి కొలమానం
డబ్బు కాదు సంతృప్తి,
సంతోషం
- భర్తృహరి



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయ క్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... అమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.

మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!



కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- **బి. రామారావు,** నిజామాబాద్

ఎవరు భిన్నం?

a

b

c


ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5. Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐

- **కె.గోపాల పిళ్లై,** సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

- గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE


జవాబులు: ఒకే ఒకటి: 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం : a

డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?
- **షేక్ బికారి,** హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- **ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు,** హైదరాబాద్

చిన్న పిల్లల విభాగం ఆధునికీకరణకు
నాట్కో ట్రస్టు చేయూత

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రి చిన్న పిల్లల విభాగం ఆధునికీకరణకు నాట్కో ట్రస్టు పూర్తి చేయూత ఇస్తుంది. ఇప్పటికే 30 పడకలతో వార్డును నిర్మించారు. అత్యాధునిక వెంటిలేటర్లు, వార్మర్లు, ఫొటోథెరపి యూనిట్లను సరఫరా చేశారు. దీనివల్ల చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పడ్డాయి. శిశు మరణాలను గణనీయంగా తగ్గించగలిగారు.. ఇందుకోసం సుమారు రూ.2 కోట్లు వ్యయం చేశారు. తాజాగా పురాతనమైన వార్డును నవీకరించే పనులను ప్రారంభించారు. ఇవి తుది దశకు చేరుకున్నాయి. నాలుగు జిల్లాల నుంచి వచ్చే పిల్లలకు ఆధునిక వైద్యం అందేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు వైద్య పరికరాలను అందజేస్తున్నారు. నాట్కో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నన్నపనేని వెంకయ్య చౌదరి, ఆ సంస్థ కార్పొరేటు వ్యవహారాల ప్రతినిధి సదాశివరావు సోమవారం ఆ విభాగంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వచ్చే నెల రెండో వారానికి పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రాజునాయుడు మాట్లాడుతూ పెరుగుతున్న రోగుల అవసరాల దృష్ట్యా మరికొన్ని వార్మర్లు, ఫొటోథెరపీ యూనిట్లు సరఫరా చేయాలని వారిని కోరారు. అదేవిధంగా ఎన్ఐసీయూను కూడా ఆధునీకరించాలని కోరారు. ఆయనతోపాటు ఆ విభాగం అధిపతి రాజు, ఈఈ అశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు

ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

దుర్గగుడి విశేషాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:
ఇంద్రకీలాద్రిపై నటరాజ మండపమార్గంలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మహిళలు రాహుకేతు పూజ చేస్తారు. నిమ్మకాయ దొప్పల్లో ఆవునెయ్యితో దీపారాధన చేసి మహిళలు స్వయంగా ఈ పూజను చేస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 3 గంటలకు సుప్రభాత సేవ అనంతరం జగన్మాత దుర్గమ్మకు వస్త్రాలంకృత సేవ నిర్వహిస్తారు. రూ.25 వేలు చెల్లించిన ఆరుగురు భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు. హారతి ఇచ్చిన అనంతరం వారికి అమ్మవారి తొలి దర్శనం చేయిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు శాంతి కళ్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు నిర్వహిస్తారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి
కలెక్టరేట్ ఎదుట వివిధ సంఘాల డిమాండ్


కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు


ధర్నాలో రజక సంఘం ప్రతినిధులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలంటూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఏనాడో తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలంటూ మూడు గ్రామాలకు చెందిన చెందిన రైతులు తమ ఆవేదన వెళ్లగక్కారు. నివాసగృహాల మధ్య మద్యం దుకాణ ఏర్పాటును అడ్డుకోవాలని పలువురు మహిళలు, అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన నిర్వాహకులు తమ అసంతృప్తిని వెళ్లగక్కారు.

ఏళ్లు గడుస్తున్నా పరిష్కారం ఏదీ? : బుడమేరు ఆధునికీకరణలో భాగంగా రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందంటూ బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు ఎం.హరిబాబు, తదితరులు మాట్లాడుతూ 2012లో బుడమేరు పనులు చేపట్టినా ఇప్పటి వరకూ తవ్వకంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయకపోవడం సరికాదన్నారు. మూడు మండలాల పరిధిలోని దాదాపు 300 మంది రైతులకు చెల్లించేందుకు విడుదలైన రూ.50 కోట్లను వారికి ఇవ్వకుండా ప్రభుత్వం ఇతర పథకాలకు వినియోగించుకోవడం దారుణమన్నారు. పోయిన భూములకు కూడా ఇంకా శిస్తు వసూలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి తక్షణం రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎలుకపాడు సర్పంచి ఎ.నాగేశ్వరరావు, పుట్టగుంట ఎంపీటీసీ సభ్యుడు పోలయ్య, సంఘ నాయకులు నాగేశ్వరరావు, మురళీకృష్ణ, ఆరోగ్యమ్మ, చినపుల్లయ్య, ఆరోగ్యం, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్న బాధిత రైతులు

సామాజిక రక్షణ చట్టం కల్పించాలి : రజకులకు సామజిక రక్షణ చట్టం కల్పించాలని కోరుతూ ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వెంకటరెడ్డియ్య, తదితరులు మాట్లాడుతూ నేటికి రజక వృత్తిదారులపై పలుచోట్ల దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వివక్షతకు లోనవుతున్న రజకులకు సామాజిక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందచేశారు. సంఘ నాయకులు కె.నాగభూషణం, పి.వెంకటేశ్వరరావు, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

మంత్రిపై తక్షణ చర్యలు చేపట్టాలి

ఎస్సీ వర్గాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల జేఏసీ తరఫున కలెక్టరేట్ ఎదుట రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకుడు మారుమూడి విక్టర్‌ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి బహిరంగంగా ఎస్సీల మనోభావాలను కించపరిచేలా వ్యవహరించారని ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మేరకు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు జక్కుల ఆనందబాబు, ఎం.మధుకర్, చంద్రశేఖర్, బేతపూడి రవి, లింగం ఫిలిప్ తదితరులు రిలే దీక్షలో పాలుపంచుకున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగ్రై అగ్ని, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కొ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ. **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

ప్రతి గ్రామం ఆదర్శం కావాలి

- ✤ మీకోసంలో అధికారులకు సూచించిన కలెక్టర్
- ✤ అర్జీల పరిష్కారంలో ప్రథమస్థానమంటూ వెల్లడి



మీకోసంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులకు సూచించారు. మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీకోసం అర్జీల పరిష్కారం విషయంలో జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉందని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపటి ప్రజారోగ్యానికి భంగం లేకుండా చూడాలన్నారు. డెంగీ, మలేరియా జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్ టీకాలు 76 శాతం పూర్తయ్యాయని సెప్టెంబరులో నూరు శాతం పూర్తి చేయాలన్నారు. సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను తొలిగా పెదపారుపూడి, నిమ్మకూరు, ఆత్కూరు గ్రామాల్లో ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. ఎక్సోరా సైకిల్ రిక్షా ద్వారా ఇంటింటి నుంచి చెత్త సేకరించాలనీ, మూడు గ్రామాల్లో నూరు శాతం సీసీ రహదారులు నిర్మించేలా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

కమాండ్ కమ్యూనికేషన్ కేంద్రం ఏర్పాటు

కలెక్టరేట్ ప్రాంగణంలో కమాండ్ అండ్ కమ్యూనికేషన్ కేంద్ర ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రం ఏర్పాటు కోసం 1000చ.గ. స్థలం కేటాయిస్తే అందులో ప్రీ ఫ్యాబ్రికేటెడ్ భవనం ఏర్పాటు చేస్తారని స్పష్టంచేశారు. రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించి ఈ కేంద్రం నుంచే మానిటరింగ్ చేస్తారన్నారు. పల్లెనిద్ర కార్యాక్రమం ద్వారా వచ్చిన సమస్యలు నూరుశాతం పరిష్కారం కావాలనీ, జిల్లాలో తొలిసారిగా చిన్నాపురంలో చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా 17 సమస్యలు గుర్తించగా 9 సమస్యలు పరిష్కారం అయ్యాయని, మిగిలినవి కూడా పరిష్కార దశలో ఉన్నాయని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకూ 1.93 కోట్ల మొక్కలు నాటామనీ, నవంబరు నాటికి 3 కోట్ల మొక్కల లక్ష్యం పూర్తికావాలన్నారు. జిల్లాకేంద్రమైన మచిలీపట్నంలో ట్రాఫిక్ సమస్య విషయంలో 10 రోజుల్లో మార్పు తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ-కార్యాలయ ప్రగతి అభినందనీయం

జిల్లాలో ఈ-కార్యాలయ ప్రగతి అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఆగస్టు నెలకు సంబంధించి రెవెన్యూ శాఖలో 23 వేలు, పంచాయతీరాజ్‌లో 15వేలు, జిల్లా పరిషత్‌లో 5 వేల దస్త్రాలు పరిష్కరించారన్నారు. ఈ-కార్యాలయ విధానంలో ఇన్ని దస్త్రాలు పరిష్కరించడం ఇదే ప్రథమం అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ప్రైవేటుగా నియమించిన ఇద్దరు స్ట్రెచ్చర్ బాయ్స్‌కు వేతనం ఇచ్చేందుకు తమ నెలవారీ జీతాల నుంచి రూ.8 వేల చొప్పున డీఎంహెచ్‌వో టీవీఎస్ఎన్ శాస్త్రి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జయకుమార్‌లు సమకూర్చిన చెక్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు. సామాజిక బాధ్యతగా స్పందించిన డీఎంహెచ్‌వో, సూపరింటెండెంట్‌లను అభినందించారు. కలిదిండి మండలం మట్లగుంటకు చెందిన కోకా శ్రీనివాసరావు అర్జీకి స్పందించి తక్షణం మూడు చక్రాల సైకిల్‌ను కలెక్టర్ పంపిణీ చేశారు. తొలుత జేసీ గంధం చంద్రుడు మాట్లాడుతూ పల్లెనిద్ర చేసిన అధికారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పల్లెనిద్ర గొప్ప కార్యక్రమని పేర్కొంటూ ప్రభుత్వ పథఖాల లబ్ధి పొందని వారిపై దృష్టి సారించాలని సూచించారు. అందరికి కనీస విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పించేలా చూడాలని చెప్పారు. జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్, జేసీలు అర్జీలు స్వీకరించారు. పలువురు వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం లభించేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.

డిసెంబరు కల్లా చెత్త నిర్వహణ కేంద్రాలు

వీసీలో కలెక్టర్ లక్ష్మీకాంతం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో చెత్త నిర్వహణ కేంద్రాలు(సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్) ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని వీసీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి సోమవారం జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో ఆయన వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్తనిర్వహణ కేంద్రాల నిర్వహణపై వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు చెప్పారు. డిసెంబరు నాటికి ప్రతి గ్రామ పంచాయతీలో చెత్త నిర్వహణా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. తొలిగా పెదపారుపూడి, నిమ్మకూరు, ఆత్కూరు గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ఇంటింటి నుంచి చెత్తను సేకరించి కేంద్రానికి తరలిస్తారన్నారు. వాటర్ బడ్జెట్ నిర్వహణలో పనితీరుకు రాష్ట్ర స్థాయిలో మొదటిస్థానం దక్కిందన్నారు. వెలుగు పథకం కింద చెల్లించే బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి రుణాలు సవ్యంగా ఇవ్వాలని, చంద్రన్న భీమా పథకంలో క్లైమ్స్ సత్వరం పరిష్కరించాలని కోరారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి కంకిపాడు మండలంలో అన్న అమృతహస్తం పథకం అమలు చేస్తున్నామన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని జియోట్యాగింగ్ చేయడంతో పాటు గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. జిల్లాలో జ్వరాలు గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. అవసరాన్ని బట్టి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

భూముల కేటాయింపుపై తహసీల్దార్లకు ఆదేశాలు

ప్రతి గ్రామంలో చెత్తనిర్వహణ కేంద్రం ఏర్పాటు అవసరాన్ని గుర్తించి 10 సెంట్ల భూమిని కేటాయించే విధంగా తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మించాల్సి ఉన్న అంగన్‌వాడీ భవనాల కోసం ఒక్కో భవనానికి 5 సెంట్లు చొప్పున భూమిని ఇచ్చేవిధంగా చూడాలన్నారు. గ్రామాల్లో నర్సరీల ఏర్పాటు కోసం 10 సెంట్లు భూమిని సిద్ధం చేయాలని, ప్రతి మండలంలో పల్లె వనం కోసం 50 సెంట్ల భూమిని సేకరించాలని తహసీల్దార్లకు స్పష్టంచేశారు. జేసీ గంధం చంద్రుడు మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో నిత్యావసరాలు సకాలంలో పంపిణీ చేసేలా తహసీల్దార్లు చూడాలన్నారు. మీఇంటికి మీభూమి కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను పరిష్కరించే విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పలువురు జిల్లా అధికారులు వీసీలో పాల్గొన్నారు.

ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ప్రచారరథం

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభించిన ఎస్పీ



ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ త్రిపాఠి

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల పట్ల ప్రజలను చైతన్యపర్చేందుకు ఉద్దేశించిన ప్రచార రథాన్ని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం వాహనానికి పచ్చజెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ మాట్లాడుతూ శాఖా పరంగా ప్రజలకు మరింత చేరువ చేసే ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామన్నారు. ప్రజలకు ట్రాఫిక్ పట్ల అవగాహన కల్పించాలన్న సదుద్దేశంతో ప్రచారరథం ఏర్పాటు చేశామన్నారు. మద్యం సేవించి వాహనం నడపడంవల్ల ఎదురయ్యే సంఘటనలు, తదితరాలను దీనిద్వారా కళ్లకు కట్టినట్టు చూపిస్తారన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే నష్టాలను కూడా వివరిస్తారన్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకునే గుర్తించిన ప్రాంతాలను, ఏయే తరహా ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందనే విషయాలు, గతంలో చోటుచేసుకున్న ప్రమాదాలకు ఎటువంటి అంశాలు దోహదపడ్డాయి, తదితరాలను కూడా తెలియజేస్తారన్నారు. జనసమర్ధ ప్రాంతాల్లో వీడియో దృశ్యాల ద్వారా చేసే ప్రచారం వల్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఏఎస్పీ సాయికృష్ణ, ఎస్బీ డీఎస్పీ జయరాజు, బందరు ఇన్‌ఛార్జ్ డీఎస్పీ షేక్‌హుస్సేన్, ఎస్సీ,ఎస్టీ సెల్ డీఎస్పీ హరిరాజేంద్రబాబు, ట్రాఫిక్ ఎస్సైలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపైనా దృష్టి సారిస్తాం

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: సామాజిక సమస్యల పరిష్కారంపైనా దృష్టి సారిస్తామని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి స్పష్టం చేశారు. మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాచైతన్యం ద్వారా పలు సామాజిక రుగ్మతలను అరికట్టవచ్చన్నారు. ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక మాధ్యమాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం వ్యక్తి గత సమస్యల పరిష్కారం కోసమే కాకుండా తమ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా తమ వంతు కృషిచేస్తామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టే క్రమంలో ప్రజలు కూడా తగు సమాచారం ఇవ్వడం ద్వారా భాగస్వాములు కావాలన్నారు. జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీల పరిష్కారం సూచిస్తూ సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.

కలెక్టర్‌ను కలిసిన ఏఎస్పీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా ఏఎస్పీ సాయికృష్ణ జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు జిల్లా ఏఎస్పీగా పనిచేస్తున్న సాయికృష్ణ ఇటీవల జిల్లా ఏఎస్పీగా నియమితులై బాధ్యతలు స్వీరించారు. ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఏఎస్పీని అభినందించిన కలెక్టర్ జిల్లా అభివృద్ధిలో తగు సహకారం అందించాలని కోరారు.



ఏఎస్పీకి అభినందనలు తెలుపుతున్న కలెక్టర్